# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 17, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -16- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## చేతికి చిక్కిన భారత జవాన్‌ను చిత్రహింసలకు గురిచేసిన పాకిస్థాన్

బీఎస్ఎఫ్ జవాన్‌కు నరకం చూపిన పాక్



నిర్బంధంలో కళ్లకు గంతలు, నిద్రలేకుండా వేధింపులు. మాటలతో దూషణలు, తీవ్ర ఇబ్బందులు పెట్టిన పాక్

2

## రాష్ట్ర అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలి

- కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసి రావాలి: బండి సంజయ్



- గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రానికి సహకరించలేదు
- ' కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైనిక స్కూల్ ను ఏర్పాటు చేయాలి
- గత నెలలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు విజ్ఞప్తి చేశాం

2లో

## భారత్ నుంచి కీలక వాణిజ్య ప్రతిపాదన వచ్చిందన్న డొనాల్డ్ ట్రంప్



- అమెరికా ఉత్పత్తులపై సుంకాలు ఉండవంటూ భారత్ ఆఫర్ ఇచ్చిందన్న ట్రంప్
- భారత్‌లో కాకుండా అమెరికాలోనే ఉత్పత్తి చేయాలని ఆపిల్‌కు సూచన
- భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముమ్మరం



2

## గాజాపై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడులు... 54 మంది మృతి

దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

నిన్న రాత్రిపూట జరిగిన 10 వైమానిక దాడులు

వందలాది మందికి గాయాలు.. క్షతగాత్రులు నాజర్ ఆసుపత్రికి తరలింపు



2

## వక్ఫ్ సవరణ చట్టంపై కేంద్రం హామీ... సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

వక్ఫ్ (సవరణ) చట్టం 2025 రాజ్యాంగబద్ధతపై పిటిషన్లపై విచారణ

# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం



ఏపీలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు

రూ.33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్

పరిశ్రమల ఆకర్షణే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 6వ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రానున్నాయి. వీటి ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని అంచనా. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. గడచిన 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఆరుసార్లు సమావేశమై, మొత్తం 76 ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు రానుండగా, 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశాయి.

6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :

6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్:

1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా - రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు. 2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా - రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు. 3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా - రూ.1,286 కోట్ల పెట్టుబడులు,

## మోదీ, నితీశ్... చాతనైతే నన్ను ఆపండి

### - ఆందోళనలో డిపాజిటర్లు



- బీహార్ లో రాహుల్ గాంధీ పర్యటన
- దర్భంగాలో కాంగ్రెస్ అగ్రనేతను అడ్డుకున్న పోలీసులు
- విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారిందన్న రాహుల్

ఢిల్లీ: బీహార్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, సీఎం నితీశ్ కుమార్ లపై ధ్వజమెత్తారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో విద్యార్థులతో 'శిక్షా న్యాయ్ సంవాద్' పేరిట తలపెట్టిన ముఖాముఖి కార్యక్రమానికి వెళుతున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల ఆటంకాలను అధిగమించి హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించిన రాహుల్ గాంధీ, బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్ వెలుపల ఈ ఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. మిగతా.. 2లో

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?.. సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!

- రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చింది
- రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు పశ్నలు
- తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో, రాష్ట్ర బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు



ఢిల్లీ: ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా ఖండించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో, రాష్ట్ర బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై తాజాగా ద్రౌపదీ ముర్ము స్పందించారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై మిగతా.. 2లో

## కశ్మీర్‌లో రాజ్‌నాథ్ పర్యటన.. పాక్ అణుభద్రతపై తీవ్ర ఆందోళన



- ఆపరేషన్ సిందూర్ అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తొలిసారి జమ్మకశ్మీర్‌లో పర్యటన
- బాధ్యతారహిత పాకిస్థాన్ చేతిలోని అణ్వాయుధాల భద్రతపై ప్రపంచం దృష్టి సారించాలని విజ్ఞప్తి
- పాక్ అణ్వాయుధాలను ఐఏఈఏ పర్యవేక్షించాలని సూచన
- ఉగ్రదాడులను యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరిక

శ్రీనగర్: పాకిస్థాన్ అణు కేంద్రాలను అంతర్జాతీయ సంస్థ పర్యవేక్షణలోకి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశంలో ఎలాంటి ఉగ్రవాద దాడి జరగనంత వరకే ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం శ్రీనగర్‌లోని బాదామీ బాగ్ కంటోన్మెంట్ ప్రాంతంలోని సైనిక ప్రధాన కార్యాలయంలో ఆర్మీ సైనికులను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "వారు (ఉగ్రవాదులు) మన తలపై మిగతా.. 2లో

# కేసు పెట్టి లోపల వేయిస్తా..

## మహబూబ్‌నగర్ సీఈకి సీఎం వార్నింగ్!

- ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి సీరియస్ సమీక్ష
- కాళేశ్వరం తరహాలో చేస్తే సహించేది లేదని హెచ్చరిక
- ప్రాజెక్టుల నిర్మాణంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి
- అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు
- వచ్చే రెండేండ్లలో 2027 జూన్ నాటికి కృష్ణాపై అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి



హైదరాబాద్: రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి, నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ (సీఈ) రమణారెడ్డికి సీఎం తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. "అక్కడ (గతంలో పనిచేసిన చోట) చేసినట్లు ఇక్కడ కూడా చేస్తే కేసు పెట్టి లోపల వేయిస్తా" అంటూ సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. రమణారెడ్డి గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా బాధ్యతలు నిర్వర్తించిన నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూసేకరణ, పునరావాస ప్యాకేజీ (ఆర్ అండ్ ఆర్) సమస్యలు పూర్తిగా పరిష్కారమై, పంపుహౌస్‌ల పనులు ప్రారంభమైన తర్వాతే పైపులకు సంబంధించిన బిల్లులు సమర్పించాలని మహబూబ్‌నగర్ సీఈకి ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. గతంలో జరిగిన పొరపాట్లను ప్రస్తావిస్తూ, అలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నమోదు చేసిన కేసుల్లో సంబంధం ఉన్న వారిపై చర్యలు కచ్చితంగా మిగతా.. 2లో

## జూన్ 21న విశాఖకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

- జూన్ 21న విశాఖపట్నంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



అమరావతి: విశాఖపట్నంలో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ సంబంధిత శాఖల అధికారులతో ప్రాథమికంగా సమీక్ష నిర్వహించారు. మే 2న ప్రధాని అమరావతికి వచ్చినపుడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖపట్నంలో నిర్వహించాలని, ఆ వేడుకలకు తాను హాజరవుతానని సభా వేదిక నుండి ప్రకటించారు. అందుకు అనుగుణంగా జూన్ 21న విశాఖలో"Yoga for One Earth, One Health"అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయనుంది. ఈ ఏడాది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన తెచ్చేందుకు ఇప్పటికే మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా గత మార్చి 13 నుండి జూన్ 21 వరకు 100 రోజుల్లో 100 నగరాల్లో 100 ఆర్గనైజేషన్ల పేరిట గ్లోబల్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మిగతా.. 2లో

## రాష్ట్ర అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలి

హైదరాబాద్: రాజకీయ పార్టీల వైఖరి ఎలా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో మాత్రం కలిసి రావాల్సిన అవసరం ఉందన్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రానికి సహకరించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అంశానికి సంబంధించి మాట్లాడిన బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైనిక స్కూల్ ను ఏర్పాటు చేయాలని గత నెలలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు విజ్ఞప్తి చేశాను. నా విజ్ఞప్తికి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం సైనిక స్కూలు ఏర్పాటు కోసం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలి. ఇక్కడ రాజకీయ పార్టీల వైఖరిని పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కలిసి రావాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రానికి సహకరించలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసి రావాలని కోరుతున్నా' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# చేతికి చిక్కిన భారత జవాన్‌ను చిత్రహింసలకు గురిచేసిన పాకిస్థాన్

ఢిల్లీ: పంజాబ్ సమీపంలోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద పొరపాటున పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించిన భారత సరిహద్దు భద్రతా దళానికి (బీఎస్ఎఫ్) చెందిన జవాన్ పూర్ణం కుమార్ షా పాక్ సైనికుల చేతిలో చిత్రహింసలకు గురైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. 21 రోజుల పాటు పాక్ నిర్బంధంలో ఉన్న ఆయనను ఎట్టకేలకు భారత అధికారులకు అప్పగించారు. పాకిస్థాన్ అధికారులు జవాన్ పూర్ణం కుమార్ షాను అదుపులోకి తీసుకున్న తర్వాత అత్యంత దారుణంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు ఆయన కళ్లకు గంతలు కట్టి ఉంచారని, నిద్రపోనివ్వకుండా తీవ్రంగా ఇబ్బంది పెట్టారని సమాచారం. అంతేకాకుండా పాక్ అధికారులు ఆయనను తరచూ మాటలతో దూషిస్తూ, మానసికంగా వేధించినట్లు కూడా తెలిసింది. ఈ దుర్భర పరిస్థితుల్లో మూడు వారాల పాటు నరకయాతన అనుభవించిన అనంతరం షా తిరిగి భారత గడ్డపై అడుగుపెట్టారు. అంతర్జాతీయ సరిహద్దు వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో షా పాకిస్థాన్ భూభాగంలోకి ఎలా వెళ్లారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, పాకిస్థాన్ అధికారులు ఒక భారతీయ సైనికుడి పట్ల వ్యవహరించిన తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా యుద్ధ ఖైదీల విషయంలో కూడా అంతర్జాతీయ నిబంధనలను పాటించాల్సి ఉండగా పొరపాటున సరిహద్దు దాటిన జవాన్ పట్ల ఇంతటి కఠినంగా ప్రవర్తించడం గమనార్హం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?.. సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!

మొదటి పేజి తరువాయి

అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు పశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు సమాచారం. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అలాగే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 గవర్నర్ అధికారాలను, బిల్లులకు ఆమోదం తెలపడం లేదా నిలిపివేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం వంటి విధానాలను వివరిస్తుందని రాష్ట్రపతి హైలైట్ చేశారు. అయితే, ఈ రాజ్యాంగ ఎంపికలను ఉపయోగించుకోవడానికి గవర్నర్‌కు ఎలాంటి గడువును ఆర్టికల్ 200లో పేర్కొనలేదని అన్నారు.

### సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..

రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి?. రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణ వినియోగం న్యాయ సమ్మతమైనదా?. రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు?. సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?. ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?. రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా? అని ప్రశ్నించారు.

# భారత్ నుంచి కీలక వాణిజ్య ప్రతిపాదన వచ్చిందన్న డొనాల్డ్ ట్రంప్

**● అమెరికా ఉత్పత్తులపై సుంకాలు ఉండవంటూ భారత్**

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం నాడు కీలక వ్యాఖ్యలు చేశారు. పలు అమెరికన్ వస్తువులపై ఎలాంటి సుంకాలు విధించకుండా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ ముందుకొచ్చిందని ఆయన తెలిపారు. ఖతార్ రాజధాని దోహాలో పర్యటిస్తున్న ట్రంప్, అక్కడ వ్యాపార ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. "సుంకాలు లేకుండా వాణిజ్యం చేసుకునేందుకు భారత్ ఓ ఒప్పందాన్ని ప్రతిపాదించింది" అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ ప్రతిపాదనకు సంబంధించి మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు. ఇదే సమయంలో, ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో తాను మాట్లాడినట్లు ట్రంప్ తెలిపారు. భారత్‌లో మరిన్ని తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ప్రణాళికను విరమించుకుని, అమెరికాలోనే ఆ ప్లాంట్లను నిర్మించడంపై దృష్టి పెట్టాలని సూచించినట్లు చెప్పారు. "ఆపిల్ తన ఉత్పత్తిని అమెరికాలో పెంచనుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, 2025 శీతాకాలం (సెప్టెంబర్-అక్టోబర్) నాటికి ఒప్పందపు తొలి దశను పూర్తి చేయాలనే లక్ష్యంతో భారత వాణిజ్య శాఖ ప్రతినిధులు, అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం అధికారులు ఏప్రిల్ 23-25 తేదీల మధ్య వాషింగ్టన్‌లో ఫలవంతమైన చర్చలు జరిపారు. అంతకుముందు మార్చి 2025లో ఢిల్లీలో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ వాషింగ్టన్ పర్యటన సందర్భంగా, ట్రంప్‌తో చర్చలు జరిపి, 2025 శీతాకాలం నాటికి పరస్పర ప్రయోజనకరమైన, బహుళ రంగాల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తొలి దశను ఖరారు చేయాలని నిర్ణయించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసి, 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయాలనే 'మిషన్ 500' లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఈ చర్చలు ఇరు దేశాల ఆర్థిక సంబంధాలు, సరఫరా గొలుసుల సమైక్యతను పెంపొందించే ప్రయత్నాల్లో భాగమని వాణిజ్య మంత్రిత్వ శాఖ గతంలో పేర్కొంది.

## గాజాపై ఇజ్రాయెల్ మరోసారి

# భీకర దాడులు... 54 మంది మృతి

ఢిల్లీ: గాజా నగరంపై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడులతో విరుచుకుపడింది. దక్షిణ గాజాలో గురువారం రాత్రి జరిగిన వైమానిక దాడుల్లో 54 మంది మరణించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై ఇజ్రాయెల్ దళాలు రాత్రిపూట 10 వైమానిక దాడులు జరిపాయి. ఈ దాడుల్లో 54 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. వందలాది మంది గాయపడినట్లు చెప్పారు. క్షతగాత్రులను నగరంలోని నాజర్ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. అలాగే మృతదేహాలను ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఉత్తర, దక్షిణ గాజాపై బుధవారం జరిగిన వైమానిక దాడుల్లో 22 మంది చిన్నారులు సహా 70 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో ఉన్న సమయంలో ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకుపడటం గమనార్హం. ప్రస్తుతం ట్రంప్ గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రాంతీయ పర్యటన కాల్పుల విరమణ ఒప్పందానికి లేదా గాజాకు మానవతా సహాయాన్ని పునరుద్ధరించడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై కేంద్రం హామీ...

# సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

ఢిల్లీ: వక్ఫ్ ఆస్తుల విషయంలో గానీ, వక్ఫ్ బోర్డు సభ్యుల నియామకంలో గానీ ఎలాంటి మార్పులు చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు మరోసారి హామీ ఇచ్చింది. వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయడం లేదా వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను సభ్యులుగా చేర్చడం వంటి చర్యలు చేపట్టబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ రెండో అత్యున్నత న్యాయాధికారి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనానికి తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ తదుపరి విచారణ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ ఏ.జి. మసీహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. చట్టం అమలుపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలంటే సుదీర్ఘ విచారణ అవసరమని పిటిషనర్లు కోరడంతో, ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. వక్ఫ్ చట్టం, 1995 చెల్లుబాటును సవాలు చేసే పిటిషన్లను స్వతంత్రంగా విచారిస్తామని కూడా ధర్మాసనం స్పష్టం చేసింది. వక్ఫ్ చట్టం దుర్వినియోగాన్ని అరికట్టేందుకే సవరణలు తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తన ప్రాథమిక అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, దేశంలోని వక్ఫ్ బోర్డుల నిర్వహణ పారదర్శకంగా జరగాలనేదే తమ ఉద్దేశమని తెలిపింది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భూములను కూడా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన ఉదంతాలున్నాయని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణను ఆధునికీకరించేందుకే ఈ సవరణలు తెచ్చామని, ఇవి కేవలం పరిపాలనాపరమైనవే తప్ప, ఇస్లాం మత విశ్వాసాలు లేదా ఆచారాలకు సంబంధించినవి కావని కేంద్రం వాదించింది.

వక్ఫ్ అంటే...

ఇస్లామిక్ చట్టాలు, సంప్రదాయాల ప్రకారం మసీదులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి మతపరమైన లేదా ధార్మిక ప్రయోజనాల కోసం ముస్లింలు చేసిన దానం లేదా విరాళమే 'వక్ఫ్'.

# మోదీ, నితీశ్... చాతనైతే నన్ను ఆపండి

మొదటి పేజి తరువాయి

రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయినప్పటికీ, రాహుల్ గాంధీ పట్టువీడకుండా, పోలీసుల అడ్డంకులను దాటుకుని హాస్టల్‌లోకి ప్రవేశించారు. అక్కడ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని "డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్" (డబుల్ ఇంజిన్ మోసపూరిత ప్రభుత్వం) అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లను ఉద్దేశించి రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. "నితీశ్ జీ, మోదీ జీ, ఆపగలిగితే ఆపండి. కులగణన తుఫాను సామాజిక న్యాయం, విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది," అని ఆయన హిందీలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. "బీహార్ పోలీసులు నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కానీ వారు నన్ను ఆపలేకపోయారు, ఎందుకంటే మీ (మైనారిటీ వర్గం) శక్తి నన్ను కాపాడుతోంది. దేశంలో కులగణన చేపట్టాలని మేము ప్రధాని మోదీకి చెప్పాం. మీ ఒత్తిడి వల్లే ప్రధాని మోదీ కులగణన ప్రకటించారు. మీ ఒత్తిడికి భయపడి ఆయన రాజ్యాంగాన్ని నుదుటిపై పెట్టుకున్నారు. కానీ వారి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనారిటీలకు వ్యతిరేకమైనది. ఇది అదానీ-అంబానీల ప్రభుత్వం, మీది కాదు," అని రాహుల్ గాంధీ ఆరోపించారు. "భారత్‌లో, బీహార్‌లో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, మీకు దక్కాల్సినవన్నీ అమలు చేస్తామని నేను హామీ ఇస్తున్నాను," అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ప్రశ్నిస్తూ, "బీహార్‌లోని ఎన్డీయే 'డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్' నన్ను అంబేద్కర్ హాస్టల్‌లో దళిత, వెనుకబడిన విద్యార్థులతో సంభాషించకుండా అడ్డుకుంటోంది. విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారింది? నితీశ్ జీ, మీరు దేనికి భయపడుతున్నారు? బీహార్‌లో విద్య, సామాజిక న్యాయం పరిస్థితిని దాచిపెట్టాలనుకుంటున్నారా?" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో నిలదీశారు. "భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ఇది రాజ్యాంగం ద్వారా నడుస్తుంది, నియంతృత్వం ద్వారా కాదు! సామాజిక న్యాయం, విద్య కోసం మా గొంతును వినిపించకుండా ఎవరూ మమ్మల్ని ఆపలేరు," అని ఆయన మరో పోస్ట్‌లో పేర్కొన్నారు.

# కశ్మీర్‌లో రాజ్‌నాథ్ పర్యటన.. పాక్ అణుభద్రతపై తీవ్ర ఆందోళన

మొదటి పేజి తరువాయి

"వారు (ఉగ్రవాదులు) మన తలపై దాడి చేయడానికి ప్రయత్నించినప్పుడు, మనం వారి ఛాతీపై దెబ్బకొట్టి పెద్ద గాయం చేశాం. మన 'ఆపరేషన్ సిందూర్' నిస్సందేహంగా భారత్ చేపట్టిన అతిపెద్ద ఉగ్రవాద వ్యతిరేక చర్య" అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులకు, ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన 26 మంది పౌరులకు ఆయన నివాళులర్పించారు. "సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని గుర్తించి నాశనం చేయాలనే లక్ష్యంతో ఉన్న ప్రతి భారతీయ సైనికుడు కన్న కల 'ఆపరేషన్ సిందూర్'. మత ప్రాతిపదికన అమాయక పౌరులను వేరుచేసి చంపడం ద్వారా మన సామాజిక ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి వారు ప్రయత్నించారు. వారి దురుద్దేశాల ఆధారంగా మనం వారిపై దాడి చేశాం" అని రాజ్‌నాథ్ వివరించారు. పాకిస్థాన్ అణు బెదిరింపులకు భారత్ లొంగిపోదని, ఉగ్రవాద లక్ష్యాలపై మనం చేసిన దాడులతో ఇది నిరూపితమైందని ఆయన అన్నారు. "పాకిస్థాన్ అణు కేంద్రాలను అంతర్జాతీయ సంస్థ స్వాధీనం చేసుకోవాల్సిన సమయం ఇది, తద్వారా వారి అణు బూటకం శాశ్వతంగా బయటపడుతుంది" అని డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశాలు ఉన్నచోట శాంతి, శ్రేయస్సు ఉంటాయని, చెడు ఉద్దేశాలు ఉన్నచోట హింస, కష్టాలు తప్పవని స్వామి తులసీదాస్ 'రామచరితమానస్'లో చెప్పిన విషయాన్ని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. అలాగే, వ్యాధి సోకిన వ్యక్తికి తీపి పదార్థాలు తినిపించడం వల్ల నయం కాదని, కఠినమైన నివారణలు అవసరమని జాతీయ కవి రామ్‌ధారి సింగ్ దినకర్ చెప్పిన మాటలను ఉటంకించారు. "భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది, కానీ మన సార్వభౌమాధికారం, సమగ్రతకు సవాలు ఎదురైనప్పుడు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు. తమ భూభాగాన్ని ఉగ్రవాదానికి ఉపయోగించనీయమని పాకిస్థాన్ అటల్ బిహారీ వాజ్‌పేయికి హామీ ఇచ్చిందని, కానీ ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని రక్షణ మంత్రి విమర్శించారు. "సరిహద్దుల నుంచి ఎలాంటి ఉగ్రవాద కార్యకలాపాలు జరగవనే హామీపైనే ప్రస్తుత ఒప్పందం ఆధారపడి ఉంది. మీ హృదయాల్లో, దేశంలోని ప్రతి ఒక్కరి హృదయంలో తీవ్ర ఆగ్రహం ఉందని నాకు తెలుసు. ఆ ఆగ్రహం మిమ్మల్ని అధిగమించకుండా చూసుకున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. అమాయక పౌరుల హత్యలకు సరైన లక్ష్యాలను ఛేదించడం ద్వారా మీరు ప్రతీకారం తీర్చుకున్నారు" అని సైనికులను ఉద్దేశించి అన్నారు. "ఈ రోజు పాకిస్థాన్ ఎక్కడికి చేరింది? పాకిస్థాన్ నిలబడిన చోటు నుంచే బిచ్చగాళ్ల వరుస ప్రారంభమవుతుందని అంటారు. ఐఎంఎఫ్ రుణం కోసం వారు అడుక్కున్నారు, పేద దేశాలకు ఇవ్వడానికి ఐఎంఎఫ్‌కు నిధులు ఇచ్చే దేశాలలో భారత్ ఒకటి" అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. "మన దేశంలో ఏదైనా ఉగ్రదాడి జరిగితే మన ప్రతీకారం, సందేశం చాలా దూరం వెళ్తుంది. ఉగ్రవాదంపై దేశం స్పందించే తీరును ప్రధానమంత్రి ఇప్పటికే పునర్నిర్వచించారు. ఒక కొత్త సాధారణ పరిస్థితి (న్యూ నార్మల్) సృష్టించబడింది, భారత్‌లో ఉగ్రదాడి జరిగినప్పుడల్లా దీనిని ఆశ్రయిస్తాం" అని ఆయన నొక్కిచెప్పారు. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగవని ప్రధాని మోదీ స్పష్టం చేశారని, పాకిస్థాన్‌తో చర్చలు కేవలం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) గురించి మాత్రమే ఉంటాయని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. దేశానికి గర్వకారణంగా నిలిచిన వీర సైనికుల మధ్య ఉండటం తనకు సంతృప్తికరమైన అనుభవమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నార్తర్న్ కమాండ్ జీఓసీ-ఇన్-సీ లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ, 15 కార్ప్స్ జీఓసీ లెఫ్టినెంట్ జనరల్ ప్రశాంత్ శ్రీవాస్తవ, ఇతర సీనియర్ ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు

అమరావతి: ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో విజయవాడలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిర్ణయించారు. రేపు (శుక్రవారం) ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ జరగనుంది. ఈ క్రమంలో తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలను పురందేశ్వరి ఆహ్వానించారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆమె ఫోన్ చేసి, ర్యాలీలో పాల్గొనాలని కోరారు. దీంతో పురందేశ్వరి పిలుపు మేరకు జనసేనాని ఈ ర్యాలీలో పాల్గొంటానని చెప్పారు. ఇక, ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు కూడా పాల్గొంటారని పురందేశ్వరి వెల్లడించారు.

## రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం



మొదటి పేజి తరువాయి

1,200 ఉద్యోగాలు. 4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు. 5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్:

6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు. 7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా - రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు. 8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా - రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు.

ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్:

9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా - రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు. 10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా - రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

ఎనర్జీ డిపార్ట్‌మెంట్:

11) నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా - రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు. 12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు. 13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా - రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు. 14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

టూరిజం డిపార్ట్‌మెంట్:

15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి - రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు. 16) స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి - రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు

17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం - రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

ఐటీ డిపార్ట్‌మెంట్:

18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు. 19) సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా - రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు.

## ఏపీలో 19 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం.. 35 వేల ఉద్యోగ అవకాశాలు

అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఆరు ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ ఎస్ఐపీబీ సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి.రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, గదుల కొరత ఉందన్న ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని వెల్లడించారు.

# జూన్ 21న విశాఖకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

మొదటి పేజి తరువాయి



గ్లోబల్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం "యోగాంధ్ర-2025" నినాదంతో ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈశా ఫౌండేషన్, యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, వివిధ విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల భాగస్వామ్యంతో సుమారు 2 లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ మాట్లాడుతూ విశాఖలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని అన్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబును ప్రభుత్వం నోడల్ అధికారిగా నియమించిందని తెలిపారు. కావున ఇప్పటి నుండే ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం నగరంలోని వివిధ విద్యా సంస్థలకు చెందిన 8వ తరగతి నుండి డిగ్రీ, పిజి చదివే విద్యార్థులు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని చెప్పారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయుష్ మిషన్ ప్రతినిధులు, యోగా శిక్షకులు, యోగా స్పోర్ట్స్ అసోసియేషన్లు, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్లు, పిఇటిలు, స్పోర్ట్స్ కోచ్‌లు, విశాఖలోని పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సిఎస్ విజయానంద్ సూచించారు. ఈ సమావేశానికి ఢిల్లీ నుండి వర్చువల్‌గా పాల్గొన్న కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ను ఖరారు చేస్తామని, రెండు లక్షల టి షర్టులు, యోగా మ్యాట్లను రాష్ట్రానికి పంపనున్నట్టు చెప్పారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి యంటి కృష్ణబాబు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వేడుకల్లో సుమారు రెండు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ త్వరలో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ను ఖరారు చేయనుందని చెప్పారు. విశాఖలో ఈ ఈవెంట్‌ను ఎక్కడ నిర్వహించాలనేది ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. అలాగే పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, విద్య శాఖ కార్యదర్శి కె శశిధర్, సిఆర్డిఏ కమీషనర్ కె కన్నబాబు, ఐటి శాఖ కార్యదర్శి కె. భాస్కర్, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి వినయ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసు పెట్టి లోపల వేయిస్తా.. మహబూబ్‌నగర్ సీఈకి సీఎం వార్నింగ్!

మొదటి పేజి తరువాయి

ఉన్న వారిపై చర్యలు కచ్చితంగా ఉంటాయని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అయితే, ఈ కేసులతో ఎలాంటి సంబంధం లేని అధికారులు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ప్రాజెక్టుల నిర్మాణంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఒకటి రెండుసార్లు సరిచూసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన పొరపాట్ల వల్ల విజిలెన్స్ కేసులు నమోదవుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో అలాంటివి జరగకుండా బాధ్యతగా పనిచేయాలని అధికారులకు ఉద్బోధించినట్లు సమాచారం. సమావేశంలో ఒప్పంద సేవల ఉద్యోగుల వేతనాల అంశాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, అవసరం ఉన్నంత వరకే కాంట్రాక్టు సిబ్బందిని నియమించుకోవాలని, దీనిపై ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ప్రతిపాదనలు అందిన తర్వాత పరిశీలిస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల (ఓ అండ్ ఎం) కోసం పెండింగ్‌లో ఉన్న బిల్లులకు నెలకు రూ.50 కోట్లు, నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ. 75 కోట్ల వరకు కేటాయింపులు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. శిక్షణ సంస్థ వాలంతరికి రూ.10 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాల మేరకు చేపట్టాల్సిన పనులకు రూ.10 కోట్లు, దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తికి రూ.2 వేల కోట్లు అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిసింది.

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే రెండేండ్లలో 2027 జూన్ నాటికి కృష్ణాపై అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, అందుకు అనుగుణంగా నిర్ణీత గడువుతో పాటు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, అనుసరించాల్సిన కార్యాచరణపై ముఖ్యమంత్రి జలసౌధలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో పూర్తి అయ్యే ప్రాజెక్టుల పనులను వేగంగా చేపట్టాలని సూచించారు. కృష్ణా బేసిన్‌లో ప్రాధాన్యతగా ఎంచుకున్న ప్రాజెక్టులకు అవసరమైన నిధులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. భూసేకరణ వేగంగా పూర్తయ్యేందుకు రెవిన్యూ విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలని, స్పెషల్ ఆఫీసర్లు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సూదిని జైపాల్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఉద్దండాపూర్ వరకు మొదటి ప్రాధాన్యంగా పూర్తి చేయాలని చెప్పారు. ఉద్దండాపూర్ వరకు పెండింగ్‌లో ఉన్న పనులు 18 నెలల్లో పూర్తి చేయాలని, అందుకు వీలుగా కార్యాచరణ ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు. కోయిల్ సాగర్ లిఫ్ట్ ప్రాజెక్టును కూడా వచ్చే ఏడాది జూన్‌లోగా పూర్తి చేయాలని చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్, జవహార్ నెట్టెంపాడు లిఫ్ట్, రాజీవ్ భీమా లిఫ్ట్ ప్రాజెక్టులను ఈ ఏడాది డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు, కావాల్సిన నిధుల వివరాలను ముఖ్యమంత్రి గారు అధికారులను అడిగి తెలుసుకున్నారు.




తెలంగాణ ప్రయోజనాలే ప్రాధాన్యతగా కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన వాటాల సాధనకు చేస్తున్న ప్రయత్నాలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతం సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున.. కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి తెచ్చుకునేలా ట్రిబ్యునల్ ఎదుట పట్టుబట్టాలని చెప్పారు. గోదావరి బేసిన్ నుంచి పట్టిసీమ ద్వారా ఏపీ తీసుకుంటున్న 90 టీఎంసీలను ఎగువన వాడుకునేలా నీటి కోటా పెంచుకోవాలని చెప్పారు. ఈ అంశాలన్ని కృష్ణా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి కృష్ణాపై నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిర్ణీత నీటి వాటాల విషయంలో ప్రభుత్వ వాదనలు సమర్థంగా ఉండాలని అప్రమత్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టేటప్పుడు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నీటి వాటాల అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు సూచించారు.

## భూత్పూర్ జలాశయం కింద ఎంత ఆయకట్టు కు నీళ్లు అందిస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి

### మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మక్తల్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపై మక్తల్ తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి శుక్రవారం మక్తల్ లోని తన నివాసంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపిఆర్ రిపోర్టు ఫారెస్ట్ క్లియరెన్స్ ల్యాండ్ అక్విషన్ కృష్ణ బోర్డు నుండి కూడా ఎటువంటి అనుమతులు లేకుండా ఈరోజు బూత్పూర్ జలాశయం నుంచి కేవలం ఒక టిఎంసి విలువచేసే భూత్పూర్ జలాశయం నుండి కొడంగల్ కు నియోజకవర్గం నీళ్లు తీసుకుపోవడం ఇలాంటి అనుమతులు లేకుండా ముందుగానే కాంట్రాక్టర్ 100 కోట్ల బిల్లులకు పెట్టడానికి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఎంతో ఈ జిల్లా ప్రజలకు తెలుసని ఇప్పటికే భూత్పూర్ జలాశయం నుండి నీళ్లు తీసుకుపోవడం వల్ల నర్వ అమరచింత ఆత్మకూరు మండలాలు పొలాలు ఎడారిగా మారే అవకాశం ఉందని ఇప్పటికే భూత్పూర్ జలాశయం వద్ద నీళ్లు ఏమాత్రం నిలువలేదని అటువంటి పరిస్థితుల్లో కొడంగల్ ప్రజలకు ఏ విధంగా సాగునీరుస్తారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమాలకు అవినీతికి తావు లేదు...

## ప్రజలకు నగరపాలక సంస్థ అన్ని సేవలు అందిస్తున్నది.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. అక్రమాలకు , అవినీతికి ఎలాంటి తావు లేకుండా రామగుండం నగరపాలక




సంస్థ అన్ని సేవలు అందిస్తున్నదని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు , కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. నిర్ణీత వ్యవధిలోనే ఫిర్యాదుల పరిష్కారం , ధ్రువీకరణ పత్రాల జారీ తదితర అన్ని రకాల సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది నిజాయితీ గా , సమర్థవంతంగా సేవలందిస్తున్నప్పటికీ ఏమైనా లోపాలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 , మొబైల్ నెంబర్ 9440446106 అందరికీ తెలిసేలా తన ఆదేశాల మేరకు కార్యాలయం లో పలు చోట్ల నగర పాలక సంస్థ ఆద్వర్యంలోనే బోర్డులు ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. నగర పౌరులకు సుపరిపాలన పాలన అందించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## అడ్రస్ లేని కాంట్రాక్టర్-గాలికి వదిలేసిన మున్సిపాలిటి.....

## ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని స్థానికుల అభ్యర్థన.....





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మే 15. రామగుండం కార్పొరేషన్ 31వ డివిజన్ లోని తాజా మాజీ కార్పొరేటర్ ఇంటి ప్రాంగణాన్ని ఆనుకొని ఉన్న మేదరి బస్తీ, రాంమందిర్ రోడ్ అనుసంధానం చేయబడిన ప్రధాన డ్రైనేజ్ గోడ, రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సుమారు మూడు నెలల క్రితం ఈ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండానే అడ్రస్ లేకుండా పోయాడు. నిత్యం ఈ దారి రద్దీగా ఉంటుంది. ఈ దారి వెంట వెళ్లే పాదాచారులు, వాహనచోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. డ్రైనేజీ సైడ్ వాల్ కూడా పూర్తి చేయక చేయకపోవడంతో ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. గతంలో కూడా ఈ డ్రైనేజీని మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో పలుమార్లు ప్రమాదాలు కూడా సంభవించాయి. ఈ రోడ్డును పూర్తి చేయకపోవడంతో గత రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల బురదమయమైంది. డ్రైనేజ్ సైడ్ వాల్ కూడా పూర్తి చేయకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. ఈ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసి పోవడం, సంబంధిత అధికారులు పట్టించుకోక గాలికి వదిలివేయడంవల్ల పాదచారులు, వాహన చోదకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాక ఈ పనులు నిలిచిపోవడంతో తీవ్ర దుర్గంధం కూడా వెదజల్లుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీ కాలువ, రోడ్డు పనుల విషయంలో భారీ అవినీతి కూడా జరిగినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. త్వరలో వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ పనులు పూర్తి చేయకపోతే స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున స్థానికులు భారీ ఆందోళనల కూడా చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతానికి ప్రచారానికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే కు ఈ రోడ్డు, డ్రైనేజీ దుస్థితి విషయమై విజ్ఞాపన చేయగా తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పనులు తప్పక పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు. దేవుడు వరమిచ్చినా, పూజారి కరుణించడు అన్న సామెతల ఈ ప్రాంత దుస్థితి నెలకొంది. ఈ విషయమై ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకొని పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## చెరువు భూమిని

## క్రమబద్ధీకరించే అధికారం ప్రభుత్వానికి లేదు



**తుది నోటిఫికేషన్‌కు ముందు బాధితుల వాదన వినండి : హైకోర్టు**

సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మే 15: తెలంగాణ హైకోర్టు హైదరాబాద్ ప్రయత్నం. హైకోర్టు స్పష్టం చేసింది చెరువు ఎఫ్‌టీఎల్ భూములను క్రమబద్ధీకరించే అధికారం ప్రభుత్వానికి లేదని. బాధితుల వాదనలు విని, టైటిల్ పత్రాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది . చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోని భూములను ఎవరైనా ఆక్రమించుకుంటే దాన్ని క్రమబద్ధీకరించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ సరిహద్దులు గుర్తిస్తూ తుది నోటిఫికేషన్ ఇవ్వడానికి ముందు ఎదుటి పక్షం వాదనలు వినాలని తెలిపింది. సరిహద్దు లోపల ఉన్న భూమిపై హక్కులు క్లెయిం చేసే వారి వాదన వినాలని, టైటిల్ పత్రాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని హైడ్రా, రెవెన్యూ, నీటిపారుదలశాఖల అధికారులకు తెలిపింది. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం బాచుపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 175, 171లో పది ఎకరాల భూమిని ఓ కోర్టు ప్రొసీడింగ్స్‌లో జారీ అయిన ఆర్బిట్రేషన్ అవార్డు ద్వారా కూకట్‌పల్లికి చెందిన శ్రీసాయి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసింది. ఆ భూమిలో కొంతభాగం స్థానిక అంబీర్ చెరువులో భాగంగా ఉందని గుర్తిస్తూ అధికారులు ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేశారు. ప్రాథమికనోటిఫికేషన్ ఇచ్చే ముందు తమకు నోటీసు ఇవ్వలేదని.. తమ వాదన వినకుండా ఏకపక్షంగా వ్యవహరించారని పేర్కొంటూ ఆ సొసైటీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం.. ఈ హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాలతోనే అధికారులు చెరువుల హద్దులు గుర్తించే పనిచేపట్టారని తెలిపింది. అయితే హద్దులు గుర్తించే క్రమంలో నిజమైన పట్టాదారుల హక్కులకు భంగం కలగకుండా వాదనలు వినాల్సి ఉందని తెలిపింది. ఆక్రమణల తొలగింపులో మాత్రం ఎవరినీ ఉపేక్షించే అవసరం లేదని పేర్కొంది. ట్యాంక్ బెడ్, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ భూములను రెగ్యులరైజ్ చేసే అధికార ప్రభుత్వానికి సైతం లేదని స్పష్టంచేసింది. ఈ కేసులో పిటిషనర్ వాదన విని, టైటిల్ పత్రాలు పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీచేయాలని పేర్కొంది.

# సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్,



హైదరాబాద్, మే 15: ( జనం రిపోర్టర్ ): హస్తినా పురం డివిజన్ అభివృద్ధికి 7.50 కోట్ల నిధులు మంజూరు హస్తినాపురం డివిజన్ పరిధిలోని వందనపురి కాలనీ నుండి కేకే గార్డెన్ వరకు వర్షం నీటి కాలువ నిర్మాణం కోసం 7.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు హస్తినాపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. ఇటీవల ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ తో కలిసి భారీ వర్షాల వల్ల వివిధ కాలనీవాసులు వరదనీటితో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి ప్రాంతాలను కొన్ని రోజుల క్రితం పరిశీలించి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కిగౌడ్, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారికి మేయర్ గద్వాల విజయలక్ష్మి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. హస్తినాపురం డివిజన్లో గత 4 సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఆయా ప్రాంతాల వారు అనేక ఇబ్బందులకు గురయ్యారని అట్టి సమస్యను పరిష్కరించేందుకు అనేకమార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన నిధులు మంజూరు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సమస్యను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. పనులు పూర్తయితే వర్షం నీటి సమస్య ఉండదని వారు పేర్కొన్నారు. త్వరలో అట్టి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మధు యాష్కి గౌడ్ కృషితో హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు

# ఖని లో “మెగా జాబ్ మేళా”



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసిన ప్రకారం, మే 18, 2025 తేదీన గోదావరిఖనిలోని జనహర్ నగర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్న “మెగా జాబ్ మేళా”కి సంబంధించిన వివరాలు అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంప్లాయ్మెంట్ అసోసియేషన్, సింగరేణీ కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ మేళాలో 100కి పైగా ప్రఖ్యాత సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 3000 కి పైగా ఖాళీ ఉద్యోగాల భర్తీకి అవకాశాలు కల్పించబడుతున్నాయని



ఎమ్మెల్యే పేర్కొన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ తదితర అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ భవిష్యత్తు బలోపేతానికి ఈ జాబ్ మేళా వేదిక కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అంతేగాక, జిల్లా, మండల స్థాయిల నుండి వేలాది మంది యువత పాల్గొననున్న ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని వర్గాల నిరుద్యోగులు తమ బయో డేటా, అర్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలతో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం హెల్ప్ లైన్ నంబర్లు 9491144252, 9948377353 ను సంప్రదించాలని సూచించారు.

# హాయత్ నగర్



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మే, 15: ప్రెస్ నోట్ తేదీ 15/5/2025 ఈరోజు జిహెచ్ఎంసి కార్మికులను పర్మినెంట్ చేయాలి లేదా కనీస వేతనం 26,000 ఇవ్వాలి మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పాల్గొనాలని హయత్ నగర్ గాంధీ బొమ్మ దగ్గర జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య...... మాట్లాడుతూ కార్మిక హక్కులను హరిచే నాలుగు లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలి కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించాలి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా విడిఎని నిర్ణయించాలి జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాన్ని పర్మినెంట్ చేసే లోపు 26,000 చెల్లించాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చెయ్యాలి జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు పారిశుద్ధ్య సేవల్లో ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలి రామ్కీ తైతల ప్రైవేట్ ఇంజనీరింగ్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలి జిహెచ్ఎంసి పారిశుద్ధ సేవలను సామర్థ వంతంగా నిర్వహించడానికి జిహెచ్ఎంసి ఇంజనీర్లు అధికార గత ఒప్పందాల ప్రకారం జిహెచ్ఎంసి కార్మికులందరికీ డబల్ బెడ్ ఇండ్లు కేటాయించాలని కార్మికులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి సబ్బులు చెప్పులు కొబ్బరి నూనె గ్లౌజులు జాడు కట్టలు తదితర పనిముట్లు సకాలంలో చెల్లించాలి మరణించిన వారి స్థానంలో లాంగ్ ఆబ్సెంట్ ఉన్నవారి స్థానంలో అనారోగ్యం కారణం వల్ల డ్యూటీ రాకుండా ఉంటున్న వారి స్థానంలో వెంటనే వారి కుటుంబ సభ్యుల్ని గుర్తించి ఉద్యోగంలోకి కార్మికులను తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ హక్కులన్ని రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లెపాక వీరయ్య మత్స్య కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడుల రద్దు కై

## మే 20న. జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...!



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడుల రద్దుకై ఈ నెల 20న. జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా గురువారం సింగరేణి ఆర్జీ -1.డివిజన్ డీజీఎం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఎస్ సి సి డబ్ల్యూ యు ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న లు మాట్లాడుతూ ...కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం వేస్తున్నారని, ప్రజా ఆస్తులను కారుచౌకగా కార్పోరేట్లకు దారా దత్తం చేస్తున్నారని, లాభాలు బాటలో నడుస్తున్న కీలకమైన పరిశ్రమలతో సహా ప్రభుత్వ పరిశ్రమలన్నింటిని కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా 24% నుండి 100% వరకు అమ్మే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. దేశ సంపదను సహజ వనరులను ఇతర ప్రజా ఆస్తులను కాపాడాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలదనీ కానీ అందుకు భిన్నంగా పాలకులు వాటిని లూటీ చేసుకోవడానికి, కార్పోరేట్ శక్తులకు చట్టబద్ధ అవకాశాలు కల్పిస్తుందన్నారు. లేబర్ కోడ్స్ రద్దు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణ, కనీస లివింగ్ వేతనాల అమలు, నూతన పెన్షన్ విధానం రద్దు, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ తదితర డిమాండ్ల సాధనకు మే 20న. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు ఈ నరేష్ , బి అశోక్ , ఐ రాజేశం , ఎం కొమరయ్య , సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వంగూరి జగదీష్ బాబు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని... హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమం



మే 15 పొదిలి ( జనం రిపోర్టర్ ) : నెల్లూరు హోప్ ఫౌండేషన్ అడ్మిన్‌గా మానవతా మార్గంలో అడుగులు వేస్తున్న శ్రీ వంగూరి జగదీష్ బాబు గారి పుట్టినరోజును పురస్కరించుకొని, వారి పట్ల ఉన్న ప్రేమాభిమానాలను వ్యక్తపరుస్తూ, వారి సన్నిహిత మిత్రులు శ్రీ దేవిరెడ్డి శ్రీకాంత్ గారు ఓ ఎంతో అర్థవంతమైన సేవా కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ఈరోజు, హోప్ ఫౌండేషన్ తరపున చేపట్టిన అన్నదానం కార్యక్రమం, అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ జీవనోపాధి లేకున్నా నిరీక్షిస్తూ జీవిస్తున్న నిరుపేదలు మరియు యాచకులకు ఈ కార్యక్రమం ద్వారా ఆహారంతో పాటు ఆదరణను అందించారు. అంతేకాకుండా, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు సైతం పౌష్టికమైన మరియు ప్రేమతో పంచిన భోజనం ద్వారా సంతోషం చేకూర్చారు. ఈ కార్యక్రమం ద్వారా పుట్టినరోజు వేడుకను సేవా వేదికగా మార్చిన దేవిరెడ్డి శ్రీకాంత్ గారు, మరియు దీనికి కృషిచేసిన హోప్ ఫౌండేషన్, అమ్మ దీవెన ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. “ఆహారం పంచే చేయి కంటే గొప్పదీ లోకంలో లేదన్న మాటకు నిదర్శనం” గా నిలిచిన ఈ కార్యక్రమం, ప్రతి హృదయానికీ స్ఫూర్తిదాయకం.

## ఇచ్చిన హామీ ప్రకారంగా డివిజన్లోని శాశ్వత ప్రాతిపాదికన డ్రైనేజ్ పనుల అభివృద్ధి౹ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,

## కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!



, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మే, 15/05/2025.మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ ఫేస్ -2 మరయు ఎల్లారెడ్డి కాలనీ లో సుమారు 25.00 లక్షల వ్యయంతో %ఖ+ణ% డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు మరయు హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ దాదాపు 10 నుండి 15 సంవత్సరాలుగా ఏర్పడుతున్న డ్రైనేజీ లైన్ల సమస్యను ఎన్నో నెలల క్రితం ఎస్టిమేషన్ వేయించిన పనులు ప్రారంభించేందుకు పలుమార్లు టెండర్ క్యాన్సిల్ కావడం జరుగుతున్నాడంతో మళ్లీ స్వయంగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి %ఙూూ% గారి దగ్గరికి వెళ్లి సమస్యను వివరించి %+.వీ% శ్రీనివాస్ రెడ్డి గారికి చెప్పించడంతో మళ్లీ టెండర్ వేయించి పనులు ప్రారంభించడం ఎన్నో రోజులనుంచిన్న సమస్య పరిష్కరించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. అదేవిధంగా కాలనీలో ఇంకా పెండింగ్లో సీ.సీ రోడ్డు మరియు ఇతర సమస్యలను తొందర్లోనే దశలవారీగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి,రుక్మా రెడ్డి,జట్ట మహేష్,పి.కొండల్ రెడ్డి, వెంకటరామి రెడ్డి,మేకల.రమణ రెడ్డి, ప్రముక రెడ్డి,శ్రీనివాస్,సోమ్ రెడ్డి, నక్క రాజేష్,రంగ రెడ్డి,రవీందర్ రెడ్డి,మల్లారెడ్డి మరయు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ గారి కార్యాలయం.బీజేపీ మన్సూరాబాద్ - ఎల్.బి నగర్ నియోజకవర్గం.

## రైల్వే కాంట్రాక్టు కార్మికుల కు

## జి.ఓ ప్రకారంగా వేతనాలు,బోనస్ వర్తింపచేయాలి...

## సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.ఎం.కి

## వినతి పత్రం అందించిన సిఐటియు నాయకులు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. రామగుండం రైల్వే కాంట్రాక్టు కార్మికుల కు జి.ఓ. ప్రకారంగా వేతనాలు, బోనస్ వర్తింపచేయాలని, సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.ఎం.కి వినతి పత్రం గురువారం రామగుండం రైల్వే డిపోకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.ఎం రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ.. తెలంగాణ క్యాజువల్ కాంటాక్ట్, హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ 8.33శాతం వర్తింపచేయాలని పేస్లిప్స్ ఇవ్వాలని, స్టేషన్ హౌస్ కిపింగ్, కాలనీ హౌస్ కీపింగ్, రన్నింగ్ రూమ్ కాంటాక్ట్ కార్మికులకు నెలకు 6 వేల నుండి 7వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, ఏప్రిల్ నుండి పెరిగిన వీడిఏ ప్రకారంగా వేతనాలు స్కిల్ రూ.760/ సెమీ స్కిల్ రూ632/ , అన్ స్కిల్ రూ.541/ చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే సి డబ్ల్యూ హౌస్ కీపింగ్ కార్మికులకు నెలకు 12, 15 పని దినాలు మాత్రమే కల్పిస్తున్నారని నెలకు 26 రోజులు పని దినాలు కల్పించాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. జి ఓ ప్రకారం వెతనాలు, బోనస్ చెల్లించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం. రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి, రైల్వే కాంట్రాక్టు కార్మికుల యూనియన్ నాయకులు జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

## ఈనెల 21నమండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 21వ తేదీన నిజాంపట్నం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల అధ్యక్షులు వారి అధ్యక్షతన జరుగునున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ బుధవారం 10 గంటలకు నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఈ సందర్భంగా మండలంలోని సంబంధిత శాఖ అధికారులు అందరూ తప్పక హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని దయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హెూమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ ల, 2డి ఎకో రూం,



వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని, ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారునూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి...

### సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాల



సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని , ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని, జనరల్ వార్డ్ ,ఓపి రూము, మాతా శిశు వార్డు తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లకు, రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా జరగాలని, లబ్ధిదారుల వివరాలను త్వరగా కలెక్టరేట్ కు సమర్పించాలని ఆదేశించారు.అనంతరం సుల్తానాబాద్ పట్టణం లోని డంపింగ్ యార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు , సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియజ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి టి పి సి సి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం అమరచింత పట్టణంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అమరచింత మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అమరచింత, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పద్ధతి మంది బాధితులకు చెక్కులను తహసిల్దార్ రవికుమార్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ లు విష్ణు , తిరుమలేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారీ విష్ణు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్ ,యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్యామ్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తౌఫిక్, వేంకటేశ్వర్ రెడ్డి, యువజన నాయకులు రాకేష్ గౌడ్, భగవంతు రెడ్డి, బీస్ రెడ్డి, వెంకటయ్య,వెంకట్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శంకర్,రవి , చంద్రాయుడు,వెంకట్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మహ్మద్ ,సురేందర్ రెడ్డి ,దేవరాజు,నాగిరెడ్డి,చేన్నా రెడ్డి, కృష్ణా నాయక్,దేవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మేఈరోజు అనగా తేదీ 15.05.2025 నాడు మధ్యాహ్నం సుమారు 04:00 గంటల సమయంలో కుంట్లూరు నర్సరీ గౌరెల్లీ రోడ్ పక్కన గల వేప చెట్టుకు గుర్తు తెలియని మగ వ్యక్తి, వయసు సుమారుగా 45 సంవత్సరాలు కలిగిన వ్యక్తి టవల్ తో ఉరి వేసుకొని చనిపోయినాడు అని సమాచారం రాగా అక్కడికి వెళ్ళి గమనించగా అతను ఎరుపు రంగు టీ షర్టు మరియు నలుపు రంగు నెక్కరు వేసుకొని ఉన్నాడు. అతని వివరములు తెలిసినచో హయత్ నగర్ సబ్-ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఫోన్: 8712662286 సంప్రదించగలరు??

### ఆర్ డి టి ని కాపాడుకోవడానికి కోసం

## గ్రామ గ్రామంలో అవగాహన



నార్పల ( జనం రిపోర్టర్ ) : కల్పిస్తున్న సేవ్ ఆర్ డి టి జేఏసీ కన్వీనర్ సాకే రామాంజనేయులు ఆర్ టి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కు అడ్డంకులు తొలగిపోవాలంటే గ్రామస్థాయి నుండి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్లు సేవ్ఆర్డిటి జేఏసీ కన్వీనర్ సాకే రామాంజనేయులు ఆర్ డి టి కి పురుగు దేశాల నుండి నుండిదాతల నుండి వస్తున్నవిరాళాల రాకుండా ఆపడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం బండ్లపల్లి బి పప్పూరు బొందలవాడ గ్రామాలలో సేవ్ ఆర్డిటి జేఏసీ కమిటీ సభ్యులు గ్రామాలలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్డిటిని కాపాడుకుందాం అనే చైతన్య కార్యక్రమాన్ని చేశారు ఈ సందర్భంగా సాకే రామాంజనేయులు



మాట్లాడుతూ మన గ్రామాలలో అనేక కార్యక్రమాలను ఆర్డిటి సంస్థ విద్య వైద్యం వ్యవసాయం కలలు క్రీడలు పర్యావరణం పై అనేక కార్యక్రమాలు చేపడుతూ మనల్ని అభివృద్ధి వైపు నడిపిస్తు మనల్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది అయితే ఇప్పుడు ఈ కార్యక్రమాలన్నీ చేయాలంటే నిధులు అవసరం కాబట్టి నిధులు రాకుంటే ఆర్డిటి సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టలేదు కావున మనకు ఇబ్బందులు కలుగుతాయి కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడితో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని తొందరలోనే మండల కేంద్రం నార్పల లో పెద్ద ఎత్తున ర్యాలీకి తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొకన్వీనర్ రంగాపురం పుల్లప్ప శోధన పల్లి సూర్యనారాయణ. సిద్ధ రాచర్ల శివయ్య గంగాధర టైలర్ సుధాకర్ సూరి చేపల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువ గల అభివృద్ధి పనులు పూర్తి చేశాం.....

**నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు....**

**కార్పోరేషన్ పరిధిలో 45 కోట్లతో నూతన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం...**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....**



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. గత సంవత్సర కాలం రామగుండం నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు, 14వ. ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని , మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు.15వ. ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80 లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు, 65 లక్షల 50 వేల రూపాయలతో 8 ట్రాలీలు, 47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబీ లను మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించేందుకు కొనుగోలు చేశామని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామని అన్నారు. 3 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 4 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయడం వంటి పనులు పూర్తి చేశామని అన్నారు. రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి 20 లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్, 25 లక్షల రూపాయలతో 400 ఎల్ఈడి లైట్స్, 36 లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామని అన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్..డి.సి) ద్వారా 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్ లలో అవసరమైన చోట సీసీ రోడ్డు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామని అన్నారు.ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేసామని అన్నారు. వరద సహాయక నిధుల నుంచి 65 లక్షల రూపాయలు ఖర్చు చేసి మ్యాన్ హెూల్స్ నులి మరమ్మతు పనులు పూర్తి చేశామని గత సంవత్సర కాలంలో ప్రభుత్వం ఈ 58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజులలో కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు మరిన్ని ఖర్చు చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కనెక్ట్ పర్యటనకు ఆక్లాండ్ లో ఘన స్వాగతం




సింగనమల ( జనం రిపోర్టర్ ) : వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి , నేడు న్యూజిలాండ్లోని ఆక్లాండ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు వైఎస్సార్సీపీ న్యూజిలాండ్ కన్వీనర్ బుజ్జిబాబు నెల్లూరు, కో-కన్వీనర్లు ఆనంద్ ఎద్దుల, సమంత్ దేగపూడి గార్ల నేతృత్వంలో న్యూజిలాండ్ టీం ఘన స్వాగతం పలికింది.ఈ పర్యటనలో భాగంగా మే 17న ఆక్లాండ్ లో గ్లోబల్ కనెక్ట్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ మీటింగ్ లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రజా పాలనా తత్వాన్ని, అభివృద్ధి విజయాలను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లే దిశగా చర్చించనున్నట్టు ఆలూరు సాంబశివా రెడ్డి తెలిపారు.

## రాజీవ్ రహదారిపై లారీని ఢీకొన్న డీసీఎం వ్యాన్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. కుందన పెల్లి వద్ద ఉన్న రాజీవ్ రహదారిపై వెళ్తున్న లారీని నిద్ర మత్తులో డీసీఎం డ్రైవర్ లారీ వెనుక భాగాన ఢీకొన్నాడు ఆ సమయంలో ఎడమ వైపు కూర్చున్న మరో వ్యక్తి అక్కడే దూకాడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. డ్రైవర్ కి తలకు గాయమైంది మరో వ్యక్తి అందులోనే ఇరుక్కుపోయాడు రెండు వాహనాల మధ్యలో క్యాబిన్లో ఇరుకున్న విషయం 108 కి తెలపగా, తక్షణమే ప్రమాదం జరిగిన చోటికి 108 వచ్చి గాయపడ్డ వాళ్లని అంబులెన్స్ టెక్నీషియన్ వైద్యం అందిస్తూ గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. సురక్షితంగా ప్రాణప్రయస్థితి నుండి బయటపడ్డారు. ఈ సంఘటన డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని తెలిపారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన కట్టుపల్లి ప్రసాద్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రజ్ఞం పంచాయతీ చెక్కవారి పాలెం గ్రామంలో అడుసుమల్లి హరి మామగారు కట్టుపల్లి ప్రసాద్ ఈ రోజు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయి మరణించారు%మన రెవిన్యూ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో వారి కుటుంబసభ్యులని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొర్రా సురేంద్ర నీటీ సంఘం అధ్యక్షుడు రాగం కళ్యాణ్ సర్పంచ్ అరవ శంకరరావు ఎక్స్ సర్పంచ్ పుప్పాల నాగయ్య నల్లపాటి ఎల్లయ్య మోర్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

## ఖని లో వివిధ ప్రాంతాలను సందర్శించి పలు సమస్యలు , అభివృద్ధి పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) అరుణ శ్రీ...




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ గురువారం నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పలు సమస్యలు , అభివృద్ధి పనులు పరిశీలించారు. రామగుండం పట్టణ ప్రదాన రహదారి లో తరచుగా నీళ్ళు నిలిచిపోతున్న ఉపరితల కాలువను పరిశీలించారు. ఈ కాలువ స్థానంలో మాస్టర్ ప్లాన్ కు లోబడి కొత్త కాలువ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రక్కన నివాసితుల సౌకర్యార్థ%శీ% వేరుగా భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. రామగుండం లో నిరుపయోగంగా ఉన్న సీనియర్ సిటిజన్ హాల్ భవనం పరిశీలించి, యుద్ద ప్రాతిపదికన శుభ్రం చేసి దాన్ని ఉపయోగంలోకి తీసుకురావల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం , మల్కాపూర్ లలో సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అవసరానికి తగ్గట్లుగా అప్ గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్ , ఎ ఇ మౌనిక , నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ వంగూరి జగదీష్ బాబు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని...

## సేవే మానవ ధర్మం అన్న మహెూన్నత కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : నెల్లూరు హెూప్ ఫౌండేషన్కు నిర్వాహకులుగా సేవలందిస్తున్న శ్రీ వంగూరి జగదీష్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా, మానవత్వాన్ని ప్రతిబింబించే గొప్ప సేవా కార్యక్రమం జరిగింది. ఈ ప్రత్యేక దినాన్ని మరింత అర్థవంతం చేసేందుకు, వారి సోదరులు మరియు హెూప్ ఫౌండేషన్ నెల్లూరు గౌరవ సభ్యులు శ్రీ బావిశెట్టి వెంకట కిషోర్ గారు, తమ ప్రేమాభిమానాలను చేతకానిస్తూ, ఒక సేవా కార్యక్రమానికి ముందడుగు వేశారు.హెూప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, పొదిలి పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలు, యాచకులు, అవసరంలో ఉన్న ప్రజలకు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆహారాన్ని కేవలం పంచడం కాదు, వారి హృదయాల్లో ఆప్యాయత నింపే విధంగా ఈ కార్యక్రమం సాగింది.ఈ సేవా కార్యక్రమం ద్వారా మానవీయతకు సజీవ ఉదాహరణగా నిలిచిన జగదీష్ బాబు గారికి పుట్టినరోజు మరింత ప్రేరణాత్మకంగా మారింది. ఈ అద్భుతమైన ఆలోచనకు రూపకల్పన చేసిన కిషోర్ గారికి, మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెూప్ ఫౌండేషన్, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు.“పుట్టినరోజును ఓ ఆశీర్వాదంగా మార్చుకుంటూ... అవసరంలో ఉన్నవారికి సేవ చేయడం నిజమైన వేడుక” అనే సందేశాన్ని అందించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ స్ఫూర్తిపొందేలా చేసింది.

## బండి ముత్యాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు.

### హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, భక్తులు.



మొగల్తూరు, మే 15 జనం రిపోర్టర్: తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 50 రోజులకు గానూ రూ.10లక్షల 71 వేల 709లు ఆధాయం లబించింది. నరసాపురం అమరేశ్వర స్వామి ఆలయ ఈవో ఆర్ వి వి రామచంద్ర కుమార్ పర్యవేక్షణలో దేవాదాయ సిబ్బంది, భక్తులు లెక్కించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కడలి మాణిక్యాలరావు, ఈవో మోకా అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టితోకాలపై దర్యాప్తు చేస్తున్న ఆర్డిఓ



రేపల్లె (జనం రిపోర్టర్)నగరం మండలంలో మట్టి అక్రమ తరలింపు పై రేపల్లె ఆర్డీవో, నగరం తహసీల్దార్,రెవిన్యూ సిబ్బంది పెదమట్లపూడి, సిరి పూడి, చిన్నమట్లపూడి, పూడివాడ గ్రామాల్లో పర్యటించి సుమారు పది అడుగుల లోతు మేర మట్టి కాదోయ్ దేశమంటే తవ్వకాలు జరుగుతున్న తీరును పరిశీలించరు. మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు...

# ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సోరియా సిజిమా లేజర్ ఎగ్జిమ్ మిషన్ వితరణ



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు నందు వీటిలిగో బొల్లి మచ్చలు తెల్ల మచ్చలు సోరియాసిస్జిమా వంటి చర్మవ్యాధులకు లేజర్ ఎగ్జామ్ ద్వారా చికిత్స చేసేందుకు వీలుగా మూడు లక్షల విలువైన లేజర్ ఎగ్జిమ్ పరికరాన్ని జి.డి.వి.ఎల్ గుంటూరు అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజీ లెప్రసీ సంస్థ వారు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరుకు వితరణ చేయడం జరిగింది. ఈ పరికరం ద్వారా పైన పేర్కొన్న చర్మవ్యాధులకు సమస్యలకు చికిత్స పూర్తి ఉచితంగా చేయబడును ఈ కార్యక్రమానికి జి జి హెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ రమణ ఎస్ ఎస్ వి, డాక్టర్ సుందర చారి హ ప్రిన్సిపల్ జిఎంసి , చర్మ వ్యాధుల విభాగపు అధిపతి డాక్టర్ మోహన్ రావు , వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్,. శ్రీధర్ మరియు సిబ్బంది విద్యార్థులుపాల్గొన్నారు. ఈ యొక్క పరికరాన్ని సేవల్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూపర్డెంట్ మరియు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# దేశ గర్వమై సైనికుల గౌరవార్థమై తిరంగా యాత్రకు కదులుదాం - డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మే, 15:ఎల్బీనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన తిరంగా ర్యాలీ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాసం వెంకటేశ్వర్లు గారు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంలో ప్రతి ఒక్కరు దేశ సైనికులలో మరియు దేశ పౌరులలో మనో ధైర్యాన్ని నింపడానికి కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రాలలో ప్రతి డివిజన్లో తిరంగా ర్యాలీ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది మరియు ఈనెల 17వ తేదీన




ట్యాంక్ బండ్ దగ్గర జరిగే తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రబారి సుభాష్ చందర్ జి,జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి గారు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోర్రిగల శ్రీకాంత్ గారు, మధుసూదన్ రెడ్డి గారు,ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ గారు,శేర్లింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు గారు,కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి గారు,చింతల సురేందర్ యాదవ్ గారు,పవన్ గారు,నరసింహ గుప్త గారు,డివిజన్ అధ్యక్షులు,మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందికొండ గీతారెడ్డి గారు,జిల్లా మరియు రాష్ట్రస్థాయి నాయకులు,మహిళా మోర్చ నాయకులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం పై అవగాహన



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : " స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17 వ తేది శనివారం నాడు జరిగే " బీట్ ద హీట్ " కార్యక్రమం గురించి యన్. జి. ఓ. లకు, మునిసిపల్ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి ఈ రోజు మునిసిపల్ కార్యాలయం లో అవగాహనా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు మాట్లాడుతూ, బిల్డింగ్ ల రూఫ్ టాప్ లలో తోటలు, మొక్కలు పెంచడం ద్వారా ఉష్ణోగ్రతలు తగ్గించి, జీవవైవిధ్యాన్ని పెంపొందించవచ్చునని, పక్షులు, జంతువుల కోసం చిన్న చిన్న నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, హీట్ వేవ్ గురించి పోస్టర్లు, ఆడియో సందేశాల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ మేనేజర్ శ్రీ యన్. ఏ. వి. శివ ప్రసాద్ గారు, శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వై. వి. పి. వి. ప్రసాద్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు...

# సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే " మెగా జాబ్ మేళా" ఏర్పాట్లు పరిశీలించిన జీఎం లలిత్ కుమార్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్......



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 15. గోదావరిఖని, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు రామగుండం ఏరియా-1లో 18.మే.2025, ఆదివారం "మెగా జాబ్ మేళా" నిర్వహణ కొరకు చేయవలసిన ఏర్పాట్లు ను అర్జి-1 జిఎం లలిత్ కుమార్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సింగరేణి అధికారులతో కలిసి జవహార్ లాల నెహ్రూ స్టేడియం నందు స్థల పరిశీలన, జాబ్ మేళా కు హాజరై నిరుద్యోగ యువతి, యువకులకు సరిపడు షామియానాలు, చల్లదనం కొరకు కూలర్స్,



త్రాగు నీరు, హెల్ఫ్ డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూల కొరకు ప్రత్యేక స్టాల్స్, స్టేజి ఏర్పాట్లు, అభ్యర్థుల ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురుంచి, పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పై అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల అవగాహన సదస్సు తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో



ఏలేశ్వరం, మే 15, (జనం రిపోర్టర్) :తూనికల్లో తేడ వస్తే చర్యలు తప్పదని పెద్దాపురం డివిజన్ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు భళ్ళమూడి నారాయణమూర్తి అన్నారు. మెట్రాలజీ వారోత్సవాలలో భాగంగా స్థానిక ధ్యాన మందిరంలో ఏలేశ్వరం మర్చంట్ అసోసియేషన్ గురువారం




ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వ్యాపారులు తుకాలు కొలతలలో పారదర్శకంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వి మోహన్ మాట్లాడుతూ వేయింగ్ మిషన్లు ప్రతి ఏడాది రెన్యువల్ చేయించుకోవాలని, ప్యాకింగ్ ప్రోడక్ట్స్ లో తేడా రాకుండా చూసుకోవాలని, తేడా వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం వ్యాపారులు పాల్గొన్నారు.

# : గోపాల్రావుపేట లో దొంగల స్వైర విహారం

**ఇద్దరి ఇండ్లల్లో దొంగతనం...80 తులాల వెండి నాలుగున్నర తులాల బంగారం..**

**1.60 లక్షల నగదు చోరీ...వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న జనం.**



రామడుగు, , (జనం రిపోర్టర్) :రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నల్ల శ్రీనివాస్ ఏగుర్ల బీరయ్య ఇద్దరి ఇండ్లలో దొంగలు పడి ఇంటి తాళాలు పగలగొట్టారు. అనంతరం బీరయ్య ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి 80 తులాల వెండి లక్ష రూపాయల నగదు అలాగే నల్ల శ్రీనివాస్ ఇంట్లో బీరువా పగులగొట్టి 60000 నగదు నాలుగున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. కాగావేములవాడ రాజన్న ఆలయం దర్శనం కోసం బీరయ్య శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కలిసి బుధవారం సాయంత్రం 6 గంటలకు వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి తెల్లవారుజామునమూడు గంటల 30 నిమిషాల వరకు వచ్చి ఇంట్లో చూసేసరికి ఇంట్లోను సామాను చిందరవందరగా పడి ఉన్నాయి.. దీంతో వెంటనే స్థానిక పోలీసులకు బాధితులు సమాచారం అందించి ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి విచారణ చేపట్టారు.

# ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ



చొప్పదండి, జనం రిపోర్టర్:చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని ఆలయ ఆవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల పోచయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య మేకల కనకమ్మ కొడుకు కోడలు మేకల తిరుపతి లావణ్యలు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ వారికి ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా వారు 50 ఒక్క కట్టలను వితరణగా అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ గాండ్ల అంజయ్య గోవుల సంరక్షకులు కైరి మల్లేశం సంబోజి భాను హర్ష తదితరులు పాల్గొన్నారు

# అధికారిక కార్యక్రమంలో అనధికారుల పెత్తనం..




నార్పల జనం న్యూస్ :ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించే దిశగా వారి స్వయం ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ప్రవేశ పెట్టడం పెట్టారు. ఇందులో భాగంగా నార్పల మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమంను అధికారులు, ప్రజా ప్రతినిధుల చేత నిర్వహించాల్సి ఉండగా కొందరు అధికారులు ప్రోటోకాల్ విస్మరించి కొందరు రాజకీయ నాయకులకు లబ్ది చేకూరేలా వారి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వారితో కలిసి వేదిక పంచుకోవడం గమనార్హం. ఇదంతా ఎలా ఉందంటే సొమ్ము ఒకరిది - సోకొకరిది అన్నట్లుగా ఉందంటూ పలువురు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ప్రజాదర్బార్లో ప్రజా సమస్యల రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి...



చాట్రాయి, జనం రిపోర్టర్: చాట్రాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు .పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలుఅర్జీ రూపంలో ప్రజలు మంత్రి దృష్టికి అర్జీల రూపంలో అందించడం జరిగింది. భూములకు సంబంధించిన సమస్యలపై ,వికలాంగుల పెన్షన్ల సమస్యలపై, వికలాంగులకు ట్రై సైకిళ్లు ఇప్పించాలని సమస్యలతో కూడిన అర్జీలు మంత్రి పార్థసారధి స్వీకరించారు.సంబంధిత అధికారుల ను పిలిచి సమస్య పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. ముఖ్యంగా మండలంలో భూ సమస్యలు పట్టాదారు పాసు పుస్తకాలు అవకతవకలు, ఆన్లైన్లో భూముల నమోదు అవకతవకలపై రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.రెవెన్యూ సిబ్బందిని, విఆర్వోను పలుసార్లు పిలిచిన రాకపోవడంతో రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు వస్తేనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మీరు గ్రామాల్లో ఉన్న రైతులకు ఏం పని చేస్తారు మీరు అని గట్టిగా హెచ్చరించడం జరిగింది. తాసిల్దార్లు మారిన రెవెన్యూ సిబ్బంది అధికారులు మారిన గ్రామాలలో రైతుల సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయని రైతులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగటం మాత్రం తప్పడం లేదని సంవత్సరాల తరబడి సమస్యలు అలాగే ఉండిపోతున్నాయని వెంటనే భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు సభ కలెక్టర్ స్మరన్ రాజ్, ఇన్చార్జి తహసిల్దార్ ఈశ్వరరావు, ఎంపీడీవో విజయలక్ష్మి, ప్రభుత్వ శాఖల అధికారులు ,కూటమి నాయకులు మందపాటి. బసవ రెడ్డి ,మో రంపూడి. శ్రీనివాసరావు, అధికారులు ,కూటమి నాయకులు మందపాటి. బసవ రెడ్డి ,మో రంపూడి. శ్రీనివాసరావు, మరిడి .వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన బీసీ కార్పొరేషన్ ఈడీ



నార్పల జనం రిపోర్టర్:రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించాలనే ఉద్దేశంతో బీసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం నార్పల మండల కేంద్రంలో ఆకుల బాబు బిల్డింగ్ లో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, ఇంచార్జ్ ఎంపీడీవో భాస్కర్, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామల, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ప్రారంభించారు. మండలంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేపించడంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపించారని, శిక్షణా వ్యవధి దాదాపు 90 రోజులదాకా ఉంటుందని, ప్రతి మహిళ శిక్షణను వినియోగించుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీఓ తెలిపారు. శిక్షణ కాలంలో క్రమం తప్పకుండా 90 రోజులలో 80 రోజులకు తగ్గకుండా హాజరావ్వాలని, శిక్షణాంతరం ప్రతి మహిళకు సర్టిఫికెట్ తో పాటు ఉచితంగా కుట్టు మిషన్ ప్రభుత్వం అందజేస్తుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పేర్కొన్నారు. సర్టిఫికెట్ ద్వారా బ్యాంకుల యందు లోన్ సౌకర్యం కూడా ఉంటుందని తెలుపుతూ, శిక్షణ రెండు బ్యాచ్ లు గా ఉంటుందని, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు మొదటి



బ్యాచ్, 2 నుంచి సాయంత్రం 5 వరకు రెండవ బ్యాచ్ ఉంటుందని, శిక్షణకు హాజరయ్యే ప్రతి మహిళా ఫేషియల్ ద్వారా అటెండెన్స్ ఉంటుందని తెలిపారు. శిక్షణ ఇవ్వడానికి ఒక కోఆర్డినేటర్ తో పాటు ఇద్దరు శిక్షకులు ఉంటారని, బ్యాచ్ కు 70 మంది చెప్పున శిక్షణ తీసుకుంటారని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగపరిచి మహిళలకు ఉపయోగపడే పథకాలను ఏవి ఇవ్వలేదని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను నెలకొల్పిందని ఆకుల విజయకుమార్ బాబు తెలిపారు. శిక్షణా కాలంలో క్రమం తప్పకుండా వచ్చిన వారికి మాత్రమే సర్టిఫికెట్ తో పాటు ఉచితంగా కుట్టు మిషన్ ఇస్తామని, సరిగ్గా హాజరు కాని వారికి ఎవరు చెప్పినా కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడం కుదరదని కోఆర్డినేటర్ జానకి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూ సమస్యపై సీఎం ను కలిసిన బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్

### భూ సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



మేడ్చల్ జిల్లా మేడిపల్లి జనం రిపోర్టర్: బోడుప్పల్ నగర మాజీ మేయర్ ఆద్వర్యంలో, బోడుప్పల్ లో ఉన్న దళితుల భూ సమస్య పరిష్కారించాలని గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, ఆయన నివాసంలో కలసి చర్చించడం జరిగింది. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ అజయ్ యాదవ్, మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందడంతో దళితులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ల్యాండ్ పుల్లింగ్ క్రింద ప్రభుత్వం లేఅవుట్ చేయగా కొన్ని ఇబ్బందులతో ఆగిపోవడం జరిగింది. దళితుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించేందుకు సీఎంను కలిసామని త్వరలోనే భూ సమస్య పరిష్కారమవుతుందన్నారు. దీనితో పాటు బోడుప్పల్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు అని తెలిపినారు.

## కొడంగల్ పట్టణంలోని నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలించిన సీస్ రామకృష్ణ రావు. వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ , ఎస్పీ నారాయణ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:జనం రిపోర్టర్:వికారాబాద్ జిల్లా పరిగి మండలం సుల్తాన్పూర్ ప్యాడి సెంటర్ ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుదానం కొనుగోలు విషయం పంటలపై రైతులను అడిగి తెలుసుకున్న సిఎస్...పరిగి ప్రాంతంలో నీటి సమస్య ఉందని సీఎస్కు వివరించిన రైతులు...ప్రాజెక్టుల ద్వారా నీటి సమస్య తీర్చే ప్రయత్నం చేస్తుందని తెలిపిన సిఎస్...

## బాలురు, బాలికలు, వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్:2025-జూన్ 9 నుండి 11 వరకు కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని ఇండోర్ స్టేడియంలో జరుగుతుంది అని డబ్ల్యుడిబిఏ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్ మరియు వైస్ ప్రెసిడెంట్ బ్యాట్ డా. పింగిలి. రమేష్ రెడ్డి సంయుక్తంగా వెల్లడిబాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బ్యాట్ కి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ డబ్ల్యుడిబిఏ 2025 జూన్ 9 నుండి 11 వరకు,మూడు రోజుల పాటు "బాలురు, బాలికలు, పురుషులు మరియు మహిళల కోసం వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ను కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ కిట్స్ డబ్ల్యు క్యాంపస్ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని డబ్ల్యుడిబిఏ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్ మరియు వైస్ ప్రెసిడెంట్ బ్యాట్, డబ్ల్యుడిబిఏ జనరల్ సెక్రటరీ మరియు కిట్స్ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్. పింగిలి. రమేష్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. ఆసక్తిగల ఆటగాళ్ళు వెబ్‌సైట్ లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్ మోడ్ ద్వారా వారి పేరు నమోదు చేసుకోవాలి. వెబ్‌సైట్ లింక్ ఈ టోర్నమెంట్-2025 కేటగిరీస్: పురుషులు మహిళలకు అండర్-11 సంవత్సరాలు, అండర్-13, అండర్-15, అండర్-17 మరియు అండర్ -19 సంవత్సరాల క్రీడా కారులు పాల్గొన వచ్చు. ఇందులో సింగిల్స్, డబుల్స్ మరియు మిక్స్‌డ్ డబుల్స్ బ్యాడ్మింటన్ కేటగిరీస్ లో ఆటలు నిర్వహించబడతాయి. యువత బహుళ డైమెన్షనల్ ఎదుగుదలను సాధించడానికి శారీరక మానసిక పెరుగుదల కోసం,ఆటలు ఆడటం కోసం కొంత సమయాన్ని కేటాయించాలి. ప్రతి క్రీడా కారునికి పోరాట పటిమ తప్పని సరి అని సగర్వంగా తెలిపారు. ఆసక్తిగల బ్యాడ్మింటన్ ఆటగాళ్ళు ఏవైనా తదుపరి విచారణల కోసం ఈ క్రింది మొబైల్ నంబర్ లకు సంప్రదించండి:1. డాక్టర్ పి. రమేష్ రెడ్డి-944059988 2. డి. నాగకిషన్-9848027755 (విజయ క్లాత్ స్టోర్స్, చౌరస్తా, వరంగల్ ప్రవేశాలకు చివరి తేదీ: జూన్ 4, 2025 సాయంత్రం 5.00 గంటల వరకు సంప్రదించండిఈ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఏ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి రమేష్ రెడ్డి, కోశాధికారి డి నాగకిషన్, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మర్లవాడలో ఘనంగా పోచమ్మ బోనాలు





చొప్పదండి,జనం రిపోర్టర్:కురుమల కుల దైవం బీరప్ప మహంకాళి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా చొప్పదండి పట్టణంలోని స్థానిక మర్లవాడకు చెందిన కురుమ కులస్తులు గురువారం రోజున ఒగ్గు బిర్ల పూజార్ల సమక్షంలో అమ్మవారు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్లవాడలోని ప్రతి ఇంటి నుంచి బోనం తీసి ధూపదీప నైవేద్యాలు పోచమ్మ తల్లికి సమర్పించారు. కుల పండుగను ప్రారంభించే మొదట అమ్మవారికి బోనాలు సమర్పించడం పూర్వం నుండి వస్తున్న ఆచారం గా నిర్వహిస్తున్నామని కుల పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రాయుడు, బండారి వీరమల్లు, మల్లేశం,అమరగొండ మొండయ్య,అమరగొండ తిరుపతి,పెద్ది తిరుపతి,కచ్చు రాజమల్లు,అమరగొండ,మల్లేశం శ్రీనివాస్,సురేష్,సాయిల్ల కనకయ్య, ఇరుమల్ల కొమురయ్య,రాయుడు,అశోక్,కచ్చు రమేష్,అంజయ్య, బీర్బల్,రమేష్,ప్రవీణ్,అశోక్ మరియు భక్తులు, మహిళలు,పిల్లలు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణకు అర్హులైన అభ్యర్థులు మే 17 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :జనం రిపోర్టర్:భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి (భూ హక్కుల రికార్డు) చట్టం-2025 ను ఏప్రిల్ 14న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటర్ లో గణితం (60 శాతం మార్కులు) నుంచి బీటెక్ సివిల్ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు మే 17 వరకు మీ- సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. రెవెన్యూ పరిపాలనకు, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహాయంగా, రాష్ట్రంలోని దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని యోచిస్తోందని, లైసెన్సుడు సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) దరఖాస్తులను ఆహ్వానించిందని, రాష్ట్రంలోని అన్ని మీసేవా కేంద్రాల్లో రూ.100 చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చుని, మీసేవా కేంద్రాల్లోనే ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవలెను.

## గోపాల్రావుపేట లో వరుస దొంగతనాలు

### ఇద్దరి ఇండ్లల్లో దొంగతనం...80 తులాల వెండి నాలుగున్నర తులాల బంగారం..1.60 లక్షల నగదు చోరీ..

### .వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న జనం.



రామడుగు,జనం రిపోర్టర్:రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నల్ల శ్రీనివాస్ ఏగుర్ల బీరయ్య ఇద్దరి ఇండ్లలో దొంగలు పడి ఇంటి తాళాలు పగలగొట్టారు. అనంతరం బీరయ్య ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి 80 తులాల వెండి లక్ష రూపాయల నగదు అలాగే నల్ల శ్రీనివాస్ ఇంట్లో బీరువా పగులగొట్టి 60000 నగదు నాలుగున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. కాగావేములవాడ రాజన్న ఆలయం దర్శనం కోసం బీరయ్య శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కలిసి బుధవారం సాయంత్రం 6 గంటలకు వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి తెల్లవారుజామునమూడు గంటల 30 నిమిషాల వరకు వచ్చి ఇంట్లో చూసేసరికి ఇంట్లోను సామాను చిందరవందరగా పడి ఉన్నాయి.. దీంతో వెంటనే స్థానిక పోలీసులకు బాధితులు సమాచారం అందించి ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి విచారణ చేపట్టారు.

## సీఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించిన పోలీసులు...





చిగురుమామిడి ( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శకటోత్సవం కార్యక్రమాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లను,ట్రాక్టర్లను,ద్విచక్ర వాహనాలతోపాటు భక్తులు తమ వాహనాలను పూల మాలలతో అందంగా అలంకరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ పలు ప్రదక్షిణలు చేశారు. ఈనెల 16న శుక్రవారం ఉదయం 4గంటల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని అర్చకులు శేషం నరసింహచార్యులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు. రథోత్సవం సందర్భంగా ఉదయం స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆలయం వద్ద వాహనాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ట్రాఫిక్ తో భక్తులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సందబోయిన శ్రీనివాస్ యాదవ్, ట్రైని ఎస్సై జగదీశ్వర్ తమ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సుందరగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం... నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం... ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...



చిగురుమామిడి( జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07వ 10వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై గురువారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి




గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురువులు సోమయ్య,రవీందర్ రెడ్డి,రఘునాథ్,దేవిక,రాజయ్య,కిష్టయ్య,మహేందర్ రెడ్డి,శారద,పూర్వ విద్యార్థులు బొల్లి లలిత, శ్రీమూర్తి సతీష్,గిరబోయిన రవీందర్,బుర్ర వినోద్ కుమార్,ఎనగందుల సంపత్,శేషం ప్రియాంక,బట్టు శ్రీనివాస్,శ్రీమూర్తి అరవింద,అనూష,శ్రీతేజ, అనూష,స్వప్న,మానస,తిరుమల,కంది ప్రదీప్,బొమ్మగాని రామకృష్ణ,తులాల వెంకటేష్,కేంశెట్టి అజయ్,జీల రమేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగం వృధా కానివ్వం. పాడి.మల్లారెడ్డి, తోకల. కొమరారెడ్డి



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్: అమరత్వంతోఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరిస్తాం. జిల్లా కార్యదర్శి కర్రె. బిక్షపతి, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె.బిక్షపతి పేర్కొన్నారు. గురువారం హాసన్ పర్తి మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల సిపిఐ14వ మహాసభ వస్కుల.భరత్, సాంబరాజ్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి కర్రే.బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శినేదునూరి.రాజమౌళి,భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి.జ్యోతి, బి కే ఎం యు జాతీయ కమిటీ సభ్యులుమోతే.లింగారెడ్డి, హనుమకొండ జిల్లావ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కర్రే. బిక్షపతి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతవిద్వేషాలను రెచ్చగొడుతూకులాలు ,మతాల మధ్యసిచ్ పెడుతూ రాజకీయ పబ్బంగడుపుతున్నారని విమర్శించారు . కమ్యూనిస్టు పార్టీఅధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన ఉండి పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సర్పంచులుగా ఎంపిటిసిలుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హాసన్ పర్తి మండలం కేంద్రంలో26 ,27 తేదీల్లో జరుగు సిపిఐ జిల్లా2వ మహాసభలనువిజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరుజ్యోతి,బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి.రాజమౌళి సంయుక్తంగా మాట్లాడుతూదోపిడి ,పేదరికం ఉన్నన్ని రోజులు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం సిపిఐ రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో వామపక్ష భావజాలాన్ని తుడిచిపెట్టాలనే దృష్ట్యా పన్నాగంతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై మిల్ట్రీదాడులు చేస్తుందని అన్నారు. మావోయిస్టులపై దాడులను వెంటనేఆపాలని డిమాండ్ చేశారు .నియోజకవర్గాల పునర్విజన్లో భాగంగా హసన్ పర్తి శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా మెట్టు. శ్యాంసుందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షేక్ బాబు, జక్కుల .సాంబరాజు ,గిన్నవరపు రాజు వస్కుల .భరత్ ,పుట్ట .రాజు ,కల్వచర్ల .వెంకటేశ్వర్లు, నే దునూరి .సాంబయ్య బిఎస్ఎన్ఎల్ ,రేణుకుంట్ల. రాజయ్య ,దోమ.మిథున, మంద .జ్యోతి గడ్డం. చంద్రమౌళి ,చెల్పూరి. రాము భాష బోయిన. కుమారస్వామి ఆర్టిసి, కొత్తగట్టు .శ్యామ్, తోకల.హంసారెడ్డి మంద స్వరూప మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎల్లాపూర్ గ్రామ కార్యదర్శిగా షేక్ బాబుతో పాటు 17 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్రె బిక్షపతి నే దునూరి. రాజమౌళి,మోతే.లింగారెడ్డి మెట్టు .శ్యాంసుందర్ రెడ్డి ,వస్కుల .భరత్ ,సాంబరాజు ధోమ మిథున,స్వరూప ,మంద జ్యోతి సుబ్బయ్య పల్లి మడిపల్లి వంగపాడు ఎల్లాపూర్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గడ్డ పోరంబోకు స్థలం లో వేసినా అక్రమ నిర్మాణం పై వార్తలు పెట్టవద్దు అని నిర్మాణదారుడు విలేఖర్లతో మంతనాలు....!!!

ప్రభుత్వ కాలువ గెడ్డ పోరంబోకు కబ్జా చేసే రేండు పెద్దా రేకులు షెడ్లు నిర్మాణం చేసే సుమారుగా 800 గజాలు కబ్జా....సుమారుగా 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినందుకు ప్రయత్నాలు....

జనం రిపోర్టర్:సర్వే నెంబర్ 133 కబ్జాకు గురైనపోతూనా చర్యలు. శూన్యం..పూర్తిస్థాయిలో నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడవలసిన భాగం అధికారులు నిమ్మకు ఉండటం పాలు అనుమానాలకి భావిస్తుంది..ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రభుత్వం నుంచి జతాలు చేసుకుంటున్న రెవిన్యూ బాగా అధికారులు ప్రభుత్వ భూముల్ని కాలవుల్ని గడ్డల్ని వాగుల్ని వంకల్ని కాపాడవలసిన అధికారులు ఇలా అక్రమ భూకబ్జదారులతో చేతులు కలిపి ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు...ప్రక్కమే ప్రభుత్వ రెవెన్యూ విభాగం అధికారులు ఆ యొక్క అక్రమ రైతుల తొలగించి ఆ యొక్క స్థలాన్ని పార్కు మరియు హాస్పిటల్ పిల్లలకి ఆడుకోవడానికి గ్రౌండ్ లాగా ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు..

## ఎపిలో 19 ప్రాజెక్టులకు ఎస్ఐపిబి ఆమోదం



అమరావతి : ఎపిలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన 6 వ ఎస్ఐపిబి సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ముందుకొచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకోవడానికి డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, గదుల కొరత ఉండటంతో ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున హోటల్ రూములు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల గదులు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని సిఎం వెల్లడించారు.

## మణిపూర్‌లో 10 మంది ఉగ్రవాదులు హతం



చందేల్ : మణిపూర్‌లోని చందేల్ జిల్లాలో అస్సాం రైఫిల్స్ యూనిట్ కి, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది ఉగ్రవాదులు మరణించారని అధికారులు తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్మీ తూర్పు కమాండ్ ఎక్స్ లో పోస్ట్ చేసింది. "ఇండో-మయన్మార్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న చందేల్ జిల్లా ఖెంగ్‌జోయ్ తహసీల్‌లోని న్యూ సమతాల్ గ్రామం సమీపంలో సాయుధ క్యాడర్ల కదలికలపై నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా, స్పియర్ కార్ప్స్ ఆధ్వర్యంలోని అస్సాం రైఫిల్స్ యూనిట్ మే 14న ఆపరేషన్ ప్రారంభించింది" అని తెలిపింది. ఆపరేషన్ సమయంలో జరిగిన కాల్పుల్లో 10 మంది ఉగ్రవాదులు మృతి చెందగా, భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. కోహిమాలో ఉన్న డిఫెన్స్ పిఆర్ఓ గురువారం ఉదయం పిటిఐతో మాట్లాడుతూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని,. అది ముగిసిన తర్వాత వివరాలను తెలియజేస్తామని తెలిపారు.

## అందాల భామలపై నీళ్లు పోస్తే కాళ్లు కడిగినట్టేనా?

### బీఆర్ఎస్‌పై మంత్రి ఫైర్



**హైదరాబాద్, :** తెలంగాణ మహిళలతో అందాల భామల కాళ్లు కడిగిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ఇది తీవ్ర అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మిస్ వరల్డ్ పోటీదారులు ములుగు, రామప్ప దేవాలయ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంలోకి వెళ్లే ముందు అందాల భామలు కాళ్లు కడుక్కుని వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు నీళ్లు పోయడం వివాదాస్పదమైంది. తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో అందాల భామల హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాంక ట్రంప్ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆమె వెంట తిరిగిన నాయకుడు ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గిరిజన సంప్రదాయంలో గుడిలోకి వెళ్లే ముందు కాళ్లు కడుగుకొని వెళ్లడం సంప్రదాయం.. అదే అక్కడ పాటించారన్నారు. ఆ సమయంలో ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ అమ్మాయి.. కాళ్లకు నీళ్లు పోసిందని.. దాన్ని పట్టుకుని నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వేళ తెలంగాణ ప్రభుత్వం కాళ్లు కడిగిస్తే.. అందరి కాళ్లు కడిగించాలి కదా? కానీ అక్కడ అలా జరగలేదన్నారు. అయినా దాన్ని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? అని బీఆర్ఎస్ నేతలపై ఫైరయ్యారు. కవితమ్మ కాళ్ల దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకోవడం మీ దుహంకారం కాదా? ఈ తీరు నచ్చకే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారని పేర్కొన్నారు. అసలు తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా? తెలంగాణ పేరునే మీ పార్టీ పేరులో నుంచి తీసేశారు కదా? అని ప్రశ్నించారు. ఈ మధ్య సబితా ఇంద్రారెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని.. ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసన్నారు. వాస్తవాలు మాట్లాడాలని.. అబద్ధాలు కాదని హితవు పలికారు. ఇప్పటికైనా అబద్ధాలకు అంబాసిడర్‌గా సబితమ్మ మారొద్దన్నారు. అధికారం పోయాక ప్రజల ఆత్మగౌరవం గుర్తొచ్చిందా? అంటూ మంత్రి నిలదీశారు.

## సుప్రీంను ప్రశ్నించిన రాష్ట్రపతి.. తప్పుపట్టిన సీఎం స్టాలిన్



న్యూఢిల్లీ: బిల్లుల క్లియరెన్స్ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. దాన్ని ప్రశ్నిస్తూ ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము .. సుప్రీంకోర్టును ప్రశ్నించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద ఆమె సుప్రీంను వివరణ కోరారు. సుప్రీంను వివరణ కోరిన అంశంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందించారు. ఆ రిఫరెన్స్‌ను ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుందని సీఎం స్టాలిన్ వెల్లడించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే తమిళనాడు గవర్నర్ తమ రాష్ట్ర బిల్లులను ఆపినట్లు స్టాలిన్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏజెండ్లు అయిన గవర్నర్ల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను బలహీన పరిచే ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు నాన్ బీజేపీ రాష్ట్రాలు ఒక్కటి కావాలని ఆయన కోరారు. రాష్ట్రపతి ముర్ము చేసిన రిఫరెన్స్‌కు సమాధానం ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ బిల్లుకు ఆమోదం ఆలస్యం అయితే, అప్పుడు ఆ బిల్లులకు ఓకే చెప్పినట్లేనా అని ఆమె సుప్రీంను ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో కూడిన లేఖను రాష్ట్రపతి పంపారు.

## విశాఖలో మాయా లోకం

### రూ.460 కోట్లతో ఈస్ట్‌కోస్ట్ హేబిటేట్ సెంటర్

### 2.82 ఎకరాల్లో వర్చువల్ రియాల్టీ ఎరీనా, త్రీ స్టార్ హోటల్

### పీపీపీ విధానంలో చేపట్టేందుకు కసరత్తు

### ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ దరఖాస్తుల ఆహ్వానం

### మధురవాడలో రెండు ఐకానిక్ ప్రాజెక్టులకు వీఎంఆర్‌డీఏ ప్రణాళికలు



విశాఖ సిటీ: ఊహకందని అద్భుత ప్రపంచం కళ్ల ముందు సాక్షాత్కరించనుంది. కనివినీ ఎరుగని మాయాలోకం అందరినీ మంత్రముగ్ధులను చేయనుంది. రాష్ట్రంలోనే ఎక్కడా లేనటువంటి మిథ్యా ప్రపంచం విశాఖ వాసులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. ఇందుకోసం విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. మధురవాడ ప్రాంతంలో రెండు ఐకానిక్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. వర్చువల్ వరల్డ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించడానికి 'వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాలిటీ ఎరీనా అండ్ త్రీ స్టార్ హోటల్'తో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఈస్ట్ కోస్ట్ హేబిటేట్ సెంటర్ ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణకు దరఖాస్తులు ఆహ్వానించింది.

### రూ.470 కోట్లతో హేబిటేట్ సెంటర్

ఆధునిక వాతావరణంలో సంపన్న వర్గాల అభిరుచులకు తగ్గట్టుగా 'ఈస్ట్ కోస్ట్ హేబిటేట్ సెంటర్'ను నిర్మించాలని వీఎంఆర్‌డీఏ అధికారులు నిర్ణయించారు. ఐటీ సంస్థలకు సమీపంలో ఎండాడ లా కాలేజీ నుంచి రుషికొండ రోడ్డులో 8.82 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. పీపీపీ విధానంలో రూ.470 కోట్లతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో ఐటీ స్పేస్, బిజినెస్ సెంటర్, రిటైల్ స్పేస్, ఆడిటోరియం, సెమినార్ హాల్, పార్టీ ఈవెంట్స్ లాన్‌లతో పాటు ట్రేడ్ ఫెయిర్లు, ఆర్ట్, కల్చర్ షో, ఎగ్జిబిషన్లకు అనువుగా సౌకర్యాలు కల్పించనున్నారు. అలాగే క్లబ్ హౌస్, అంతర్జాతీయ రుచులతో వంటలు అందించే రెస్టారెంట్లు ఏర్పాటు చేస్తారు. అలాగే ఇండోర్ యాంఫీ థియేటర్, 400 మంది పట్టేలా కేఫ్‌టేరియా, 600 మంది సౌకర్యంగా కూర్చునే ఫైన్ డ్రైన్ రెస్టారెంట్లు ఉండనున్నాయి. 60 రూములు కలిగిన హోటల్, 250 మందికి సరిపడా ఈవెంట్ లాన్, సూపర్ మార్కెట్, మెడికల్, స్పోర్ట్స్ సెంటర్లు కూడా రానున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్‌పీలు ఆహ్వానించారు. ఈ నెల 20వ తేదీలోగా ఆసక్తి ఉన్న సంస్థలు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకున్న సంస్థల అర్హతలు, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోనున్నారు.వీలైనంత వేగంగా ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించాలని అధికారులు భావిస్తున్నారు.

### 2.82 ఎకరాల్లో వర్చువల్ ఎరీనా

విశాఖ వాసులకే కాకుండా ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా విశాఖలో వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని అందించేందుకు వీఎంఆర్‌డీఏ అధికారులు సరికొత్త ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఇప్పటి వరకు పార్కులు, మ్యూజియాలు, కన్వెన్షన్ సెంటర్లపైనే దృష్టి పెట్టినవారు.. ఇప్పుడు భవిష్యత్తు తరాలకు ఆసక్తికరమైన, ఆకట్టుకునేలా వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనా అండ్ 3 స్టార్ హోటల్ నిర్మాణానికి సిద్ధమవుతున్నారు. ఎండాడ లా కాలేజ్ మార్గంలో 2.82 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. గేమింగ్, వర్చువల్ రియాలిటీ, ఆగ్‌మెంటెడ్ రియాలిటీ వంటి సాంకేతికత అంశాలతో తీర్చిదిద్దనున్నారు. ఇందులో వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని పొందేలా 360 డిగ్రీల థియేటర్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూమ్, చారిత్రక యుగాల అనుభవంలోకి తీసుకెళ్లేలా వర్చువల్ టైమ్ ట్రావెల్, వీఆర్ గేమింగ్ జోన్, 350 చదరపు మీటర్ల భారీ అక్వేరియం, 20 మల్టీక్యూజన్ రెస్టారెంట్ అవుట్‌లెట్లు, 10 శాతం కమర్షియల్ అవుట్‌లెట్లతో పాటు 100 రూమ్‌లు, 1000 మంది పట్టేలా ఫంక్షన్ హాల్‌తో త్రీ స్టార్ హోటల్‌ను నిర్మించనున్నారు.

### ఆర్థిక, పర్యాటకానికి అనుగుణంగా..

పర్యాటకాభివృద్ధి కోసమే కాకుండా ఆర్థిక పరిపుష్టికి అనుగుణంగా రెండు కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నాం. ఐటీ సంస్థలకు సమీపంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో వర్చువల్ రియాలిటీ ఎరీనాతో పాటు అర్బన్ హేబిటేట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఇందుకోసం ఆర్ఎఫ్‌పీలు ఆహ్వానించాం. ఇవి ఏర్పాటైతే ప్రపంచ పర్యాటకులకు మంచి అనుభూతిని పంచడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల నిర్వహణకు వేదికలుగా నిలుస్తాయి.

## మన వేలితో మన కన్నే..!

### తుర్కియే నైచ్యానికి పరాకాష్ట

### భారత ముడి పదార్థాలతోనే డ్రోన్లు

### వాటినే పాక్‌కు పంపిన కండకావరం

### సైనికులను కూడా పంపినట్టు వెలుగులోకి

రెండేళ్ల క్రితం భయానక భూకంపం వేళ తుర్కియేకు అందరికంటే ముందు ఆపన్న హస్తం అందించింది భారతే. 'ఆపరేషన్ దోస్త్' పేరిట భారీ సాయం చేసింది. కానీ ఆ దేశం మాత్రం తిన్నింటి వాసాలే లెక్కబెడుతోంది. సాయుధ సంఘర్షణ వేళ దాయాది పాకిస్తాన్‌కు ఎడాపెడా డ్రోన్లు, ఇతర ఆయుధాలను అందజేసి కృతఘ్నుతకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. విశ్వాస ఘాతుకానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. వాటితో పాటు సైనికులను, శిక్షణా సిబ్బందిని కూడా పాక్‌కు తుర్కియే భారీగా పంపినట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. డ్రోన్ల వాడకం తదితరాల్లో వాళ్లు పాక్ జవాన్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చినట్టు తేలింది. పాక్‌కు తుర్కిష్ కంపెనీ ఆసిస్‌గార్డ్ సోంగార్ పంపిన బైరక్తార్ టీబీ2, ఈహా డ్రోన్లు ఆత్మాహుతి తరహావి. లక్ష్యంపై పడి పేలిపోతాయి. ఈ డ్రోన్ల తయారీలో భారత్ ఎగుమతి చేసే కీలకమైన మూలకాలు, ముడి సరుకులే ప్రధాన వనరులు కావడం విశేషం! మనకు వ్యతిరేకింగా ఇలా నిస్సిగ్గుగా బరితెగించిన తుర్కియేకు ఆ కీలక ఎగుమతులను తక్షణం నిలిపేయాలని రక్షణ నిపుణులు సూచిస్తున్నారు.

### కంట్రోలర్ల నుంచి రిసీవర్ దాకా...

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రశిబిరాలను భారత్ కుప్పకూల్చిన కొద్ది గంటలకే పాక్ దాదాపు 400 డ్రోన్లతో సరిహద్దు ప్రాంతాలపై దాడికి తెగించడం తెలిసిందే. తుర్కియేకు భారత ఎగుమతుల్లో సింహభాగం అల్యూమినియం, అల్యూమినియం సంబంధ ఉపకరణాలు, ఆటో ఉత్పత్తులు, విమానాల విడిభాగాలు, టెలికం ఉపకరణాలు, ఎలక్ట్రిక్ వస్తువులు, పరికరాలు తదితరాలే. వీటిలో చాలావరకు డ్రోన్ల తయారీలో కీలకం. డోన్లలోని కంట్రోలర్, ఫ్రేమ్, మోటార్, ప్రొపెల్లర్, కెమెరా, ఫైట్ కంట్రోల్, రిసీవర్, వీడియో ట్రాన్స్‌మిటర్, యాంటెన్నా, స్పీడ్ కంట్రోలర్, కంట్రోలర్లను కూడా భారత్ నుంచే తుర్కియే దిగుమతి చేసుకుంటోంది. ముఖ్యంగా కరోనా తర్వాత ఈ ఎగుమతులు ఎక్కువచయ్యాయి. ఆ విడిభాగాలతో రూపొందించిన డ్రోన్లను పాక్‌కు అందజేయాలన్నది తుర్కియే అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డోగన్ నిర్ణయమేనని తెలుస్తోంది. అతనికి అంతులేని భారత విద్వేషిగా పేరుంది. తమ డ్రోన్లు, ఆయుధాలను భారత్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించకూడదనే ఒట్టు పెట్టుకున్నారు!

### మన విమానాశ్రయాల భద్రతతుర్కియే సంస్థ చేతుల్లో!

భారత్‌లోని పలు అంతర్జాతీయ విమానాశ్రయాల్లో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా అంశాల్లో కూడా తుర్కియే పరోక్షపాత్ర ఉందని వెలుగులోకి వచ్చింది. వాటిలో కార్గో హ్యాండ్లింగ్ వంటి కీలక కాంట్రాక్టులను తుర్కియేకు చెందిన సెలెబీ ఏవియేషన్ కంపెనీ చెందిన అనుబంధ సంస్థ సంపాదించిందని తేలింది. భారత్‌లో 2008 నుంచి ఈ సంస్థ సేవలందిస్తోంది. ఏటా 58,000 విమానాలు, 5.4 లక్షల టన్నుల సరకు రవాణా బాధ్యతలను చూసుకుంటోంది. అందులో 7,800 మంది సిబ్బంది ఉన్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, గోవా, కొచ్చిన్, కన్నూర్ వంటి కీలక విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ బాధ్యతలు సెలెబీవే! గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో మేనేజ్‌మెంట్, ఎయిర్‌సైడ్ ఆపరేషన్స్ విధులను ఈ సంస్థే చూస్తోంది. విమానాలను నిలిపి ఉంచే హై సెక్యూరిటీ జోన్, ఎయిర్‌సైడ్ జోన్లన్లా సంస్థ సిబ్బందే విధుల్లో ఉంటున్నారు. ప్రయాణికుల బ్యాగులు, కార్గో పనులను చూసుకునేదీ వాళ్లే. అంతర్జాతీయ సర్వీసుల్లో కూడా ఈ బాధ్యతలను వీళ్లకే అప్పగించారు. తాజా పరిణామాల నేపథ్యంలో దీనిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆరు దేశాల్లోని 70 విమానాశ్రయాల్లో కూడా సెలెబీ కాంట్రాక్టులు సంపాదించింది.

### ముమ్మరంగా 'బ్యాన్ తుర్కియే'

పాక్‌కు సైనికసాయం చేస్తున్నందుకు నిరసనగా తుర్కియే ఉత్పత్తులను బహిష్కరించాలన్న డిమాండ్లు దేశవ్యాప్తంగా ఊపందుకున్నాయి. ఇకపై తుర్కియే యాపిల్ పండ్లను దిగుమతి చేసుకోవద్దని మహారాష్ట్రలోని కీలకమైన పుణె పండ్ల మార్కెట్ ట్రేడర్లు నిర్ణయించుకున్నారు. "మన సైన్యానికి మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నాం. తుర్కియేకు బదులు ఇక హిమాచల్, ఉత్తరాఖండ్ ఇరాన్ నుంచి ఆపిల్స్ తెప్పిస్తాం" అని పుణె వ్యవసాయోత్పత్తుల మార్కెట్ కమిటీ ట్రేడర్ సుయోగ్ జిందే చెప్పారు. పుణెలో తుర్కియే యాపిల్స్ టర్నోవర్ రూ.1,200 కోట్ల పై చిలుకే. దాంతో ఈ నిర్ణయం ఆ



దేశానికి పెద్ద దెబ్బే కానుంది. తుర్కియే నుంచి తెల్ల చలువరాయి దిగుమతులనూ నిషేధించాలన్న డిమాండ్లు విన్పిస్తున్నాయి.

### యాత్రలూ బంద్!

తుర్కియేకు మనోళ్ల విహార యాత్రలు కూడా భారీగా తగ్గాయి. ఆ దేశానికి క్యాన్సలేషన్‌లు భారీగా పెరుగుతున్నాయని ఈజ్‌మైట్రిప్, ఇగ్జిగో వంటి ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫాంలు తెలిపాయి. తుర్కియే ప్రభుత్వ వార్తా చానల్ 'టీఆర్‌టీ' తాలూకు 'ఎక్స్' ఖాతాను కేంద్రం బ్లాక్ చేసింది. టర్కీతో మన వాణిజ్యం కూడా తగ్గుముఖం పడుతోంది. 2024-25 మధ్య తుర్కియేకు మన ఎగుమతులు 5.2 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌కు బాహాటంగా మద్దతు ప్రకటించిన అజర్‌బైజాన్‌కు కూడా ఇదే సెగ తగులుతోంది. దాని రాజధాని బకు ఇటీవలి దాకా భారత పర్యాటకులకు ఫేవరెట్ డెస్టినేషన్లలో ఒకటిగా ఉండేది. ఏటా లక్షలాది మంది అక్కడికి వెళ్లేవారు. బకుకు బుకింగులు కూడా ఇప్పుడు భారీగా తగ్గిపోతున్నాయి.

### జేఎన్‌యూ కటీఫ్

తుర్కియే విద్యాసంస్థలతోనూ తెగదెంపులు చేసుకోవాలనే డిమాండ్ల నేపథ్యంలో ఆ దేశంలోని ఇనోను వర్సిటీతో అవగాహన ఒప్పందాన్ని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) రద్దు చేసుకుంది. జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. గత ఫిబ్రవరిలో కుదిరిన ఈ మూడేళ్ల ఒప్పందం ప్రకారం రెండు వర్సిటీల విద్యార్థులు, అధ్యాపకుల మార్పి డికి అవకాశముండేది.

## టార్గెట్లూ- టార్చర్లూ!



తెలుగు రాష్ట్రాల్లో కోడి పందాల సమయంలో అనేక వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. వాటిని నిర్వహించొద్దంటూ హైకోర్టు నుంచి ఆదేశాలు, పోలీసుల నుంచి హెచ్చరికలు వస్తుంటాయి. కానీ వాటిల్లో ఏ ఒక్కటీ అమలుకు నోచుకోవు. యదేచ్ఛగా పందాలు కొనసాగుతాయి. మరుసటిరోజే టీవీల్లో, పేపర్లలో వార్తలొస్తాయి. కానీ వాటిపై ఎవరూ చర్యలు తీసుకోరు. ఇప్పుడు ఇదేవిధంగా ఉన్నాయి ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలల తీరూతెన్నులు. వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహించొద్దు, పిల్లలను ఒత్తిడికి గురిచేయొద్దంటూ ప్రభుత్వం, విద్యాశాఖ పదేపదే హెచ్చరికలు జారీ చేస్తుంటాయి. ఈ సంవత్సరం కూడా ఆ పరంపర కొనసాగింది. కానీ హైదరాబాద్ సహా జిల్లాలు, మండల కేంద్రాల్లోని అనేక ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీలు సర్కారు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. వార్షిక పరీక్షలు ముగిసిన ఏప్రిల్‌లోనే మళ్లీ పైతరగతుల క్లాసులను ప్రారంభించాయి. ప్రారంభించటమే గాదు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశా లలకు ఫోన్లు చేసి, అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలంటూ లెక్చరర్లను, సిబ్బందిని అవి ఆదేశించటం గమనార్హం. ఈ రకంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయా కాలేజీలు.. మరోవైపు తమ వద్ద పనిచేసే అధ్యాపకులు, సిబ్బంది మెడపై మరోకత్తిని వేలాదీయటం కలవరపాటుకు గురిచేస్తోంది. 'మీ ఉద్యోగాలు ఉండాలంటే కచ్చితంగా మేం చెప్పిన పనులు చేయాల్సిందే. ఒక్కొక్కరు ఇంటింటికీ తిరిగి పిల్లలను పట్టుకుని రావాలి, అడ్మిషన్లు చేయించాలి, ఫీజులు వసూలు చేసే బాధ్యతను సైతం మీరే తీసుకోవాలి. అలాగని ఒకరో ఇద్దరో పిల్లల్ని తీసుకొస్తే సరిపోదు, కనీసంలో కనీసంగా ఓ పదిహేను మందిని కాలేజీల్లో చేర్పించాలి, లేదంటే మీదారి మీరు చూసుకోవాల్సి ఉంటుంది' అంటూ హుకూం జారీ చేయటం పరిపాటిగా మారింది. దీంతో ఏం చేయాలో పాలు పోక ప్రయివేటు అధ్యాపకులు, సిబ్బంది తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నారు. ఇది ఒకరకమైన వేధింపులైతే.. నాణేనికి రెండోవైపు ఇంకోరకమైన సాధింపులు కొనసాగుతుండటం అధ్యాపకులను మరింత ఒత్తిడిలోకి నెడుతోంది. ఇటీవల విడుదలైన ఇంటర్, ఎమ్‌సెట్, జేఈఈ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థుల ఘనతను తమ ఖాతాల్లో వేసుకుంటున్న యాజమాన్యాలు.. ఫెయిలైన విద్యార్థులు, మార్కులు, ర్యాంకుల్లో వెనుకబాటును మాత్రం లెక్చరర్ల వైఫల్యాలుగా చిత్రీకరిస్తూ వారిని ఆత్మనూన్య తాభావానికి గురి చేస్తుండటం విస్మయకరమైన అంశం. ఆ వైఫల్యాలకు వారిని బాధ్యులను చేస్తూ ఒక బ్రాంచి నుంచి మరోదానికి మారుస్తూ వారి జీవితాలతో ఆటాడుకుంటున్న దృష్టాంతాలు అనేకం వెలుగు చూస్తున్నాయి. ఇవన్నీ ప్రయివేటు, కార్పొరేట్ విద్యారంగంపై ప్రభుత్వ అజమాయిషీ కొరవడిన వైనాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. నియమ నిబంధనలకు విరుద్ధంగా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న ఆయా విద్యాసంస్థలు తమకున్న పలుకుబడిని ఉపయోగించి, ఇష్టానుసారంగా రాజ్యాన్నేలుతున్నాయి. వేలమందికి అడ్మిషన్లు ఇస్తున్న పలు కార్పొరేట్ కాలేజీలు..కొన్ని వందల మందికి మాత్రమే మార్కులు, ర్యాంకులు తెప్పిస్తున్నాయనే విషయాన్ని మనం మరువరాదు. ఆ మార్కులు, ర్యాంకులనే పెద్దపెద్ద హోర్డింగుల ద్వారా ప్రచారార్భాటం చేసుకుంటూ వందల కోట్లను ఆయా సం స్థలు పోగేసుకుంటున్నాయి. మిగతా ఫెయిలైన విద్యార్థుల సంఖ్యను, ఆ సంగతిని ఏమాత్రం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటూ తమ వైఫల్యాలను మరుగుపరుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవటం వారి నిష్క్రియాపరత్వం, నిర్లక్ష్యానికి నిదర్శనం. ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామంటూ చెబుతూనే.. మరోవైపు కార్పొరేట్ కాలేజీలకు ఎర్ర తివాచీలు పరవటం వారికే చెల్లింది. మన రాష్ట్రంలో సాక్షాత్తూ ముఖ్యమంత్రే, విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. మొన్నటి పది, ఇంటర్, ఎప్‌సెట్ ఫలితాల్లో ప్రభుత్వ బడులు, కళాశాలలు, గురుకులాలు%ా% ప్రయివేటు, కార్పొరేట్‌కు ధీటుగా తమ సత్తా చాటాయి. ఈ నేపథ్యంలో వాటిని మరింత బలోపేతం చేయటం ద్వారా కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి విద్యారంగాన్ని కాపాడాలి. ఉపాధ్యాయులు, అధ్యాపకుల మెడపై కత్తి పెట్టి, బోధనేతర పనులను అప్పగిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. అప్పుడే నాణ్యమైన విద్యాబోధన సాధ్యం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com